


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 15-11-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 62 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# రైతు సదస్సుకు సర్వం సిద్ధం

- హాజరుకానున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సీఎం చంద్రబాబు
- 50 దేశాల నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతులు హాజరు
- ముగింపు సభకు గేట్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ రాక
- ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి గంటా, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం: విశాఖ మహానగరం మరో అంతర్జాతీయ సదస్సుకు వేదికయ్యింది. దేశంలోని సన్న, చిన్నకారు రైతులకు మేలు చేకూర్చేందుకు నేటినుంచి మూడు రోజుల పాటు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అగ్రి హ్యాక్‌థాన్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వివిధ దేశాల నుంచి 50 మంది వ్యవసాయ శాస్త్రవేత్తలతో పాటు మన దేశం నుండి అధిక సంఖ్యలో వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ విద్యార్థులు ఈ సదస్సుకు హాజరు కానున్నారు. ఇప్పటికే ఈ వేదిక అంతర్జాతీయ స్థాయిలో రూపుదిద్దుకునేందుకు జిల్లా అధికారుల పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ వేదికకు భారత ఉప రాష్ట్రపతితో పాటు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మిలిందా గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ కూడా హాజరుకానున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పోలీసు యంత్రాంగం గావించారు. అతిథులకు వసతి, భద్రత, రవాణా, తదితర ఏర్పాట్లపై జిల్లా మంత్రి గంటా శ్రీనివాస రావుతో పాటు ఇతర ఉన్నతాధికారుల సమన్వయంతో పని చేస్తున్నారు. ఇప్పటికే భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు విశాఖ చేరుకున్నారు.




**హ్యాకథాన్‌కు ఏర్పాట్లు పూర్తి : మంత్రి గంటా**

ఈ నెల 15 నుండి 17వ తేదీ వరకు నిర్వహించనున్న అగ్రి హాకథాన్ కార్యక్రమానికి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం మంత్రి ఏపీఐఐసీ ప్రాంగణంలో అగ్రి హాకథాన్ కోసం ఏర్పాటు చేసిన ప్రధాన వేదిక, రిజిస్ట్రేషన్ కౌంటర్, మీడియా లాంజ్, డైనింగ్ హాల్, ఎగ్జిబిషన్ హాల్, ముఖ్యమంత్రి, బిల్‌గేట్స్‌ల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక హాళ్లను పరిశీలించారు. అగ్రిహాకథాన్ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తరువాయి 2లో

మోడీ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్

## భారత్‌కు బుల్లెట్ రైలు

**ప్రజల భద్రత, సమయం, ఉన్నత సేవల కోసమే**



న్యూఢిల్లీ: భారత దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం. అవసరాలకు అనుగుణంగా ముందుకు సాగుతోంది. భారత దేశం తన అభివృద్ధి ప్రణాళికలో రైల్వే వ్యవస్థను తరువాయి 2లో

## మరోసారి తగ్గనున్న జీఎస్టీ రేట్లు?

దిల్లీ: మరోసారి వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) రేట్లు తగ్గనున్నాయా? అంటే.. అవుననే సంకేతాలు వినిపిస్తున్నాయి. సోమవారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ఈ మేరకు సంకేతాలిచ్చారు. భవిష్యత్‌లో జీఎస్టీ పన్ను రేట్లు తగ్గించడమనేది దేశ ఆదాయంపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. 'గత నాలుగు నెలల్లో 28 శాతం పన్ను శ్లాబ్‌ను హేతుబద్ధం చేశాము. భవిష్యత్‌లో ఇటువంటి హేతుబద్ధీకరణ చేయడమనేది దేశ రెవెన్యూపై ఆధారపడి ఉంటుంది. మెరుగుదల, తరువాయి 2లో



## ఒప్పందం తప్పనిసరి

**సభకు హాజరుకాకుంటే లైసెన్స్ రద్దు .. బోటు ప్రమాదంపై కలెక్టర్ నివేదిక**
**పర్యాటక శాఖ మంత్రి అఖిలప్రియ ఆగ్రహం**



అమరావతి: ప్రయివేటు బోటు ఆపరేటర్ల పైన పర్యాటక శాఖ మంత్రి అఖిలప్రియ మంగళవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె బోటు ఆపరేటర్లు, సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సమావేశానికి కొంతమంది ఆపరేటర్లు హాజరు కాలేదు. దీనిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాదు, హాజరు కానీ బోటు యజమానులకు మరోసారి లైసెన్సులు ఇవ్వవద్దని, తరువాయి 2లో

అసిస్టెంట్ జియాలజిస్టు నివాసంపై

## ఏసీబీ సోదాలు



శ్రీకాకుళం: జిల్లాలోని మైనింగ్ శాఖలో అసిస్టెంట్ జియాలజిస్టుగా పనిచేస్తున్న డి. హనుమంతరావు ఇళ్లల్లో ఏసీబీ అధికారులు మంగళవారం తెల్లవారు జామున దాడులు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని ఆయనపై ఆరోపణలు రావడంతో సోదాలు నిర్వహిస్తున్నారు. గుంటూరు, శ్రీకాకుళం, పావులూరు, నిడమానూరు, ఒంగోలు ప్రాంతాల్లో ఏకకాలంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. గతంలో రూ. 5 లక్షలు లంచం తీసుకుంటూ ఆయన ఏసీబీకి చిక్కారు. ఆ కేసు దర్యాప్తు చేస్తున్న అధికారులకు హనుమంతరావు అక్రమాస్తులు కూడబెట్టారన్న సమాచారం రావడంతో ఈ మేరకు సోదాలు నిర్వహించారు. ఇప్పటి వరకు రూ. 6 కోట్ల అక్రమాస్తులు గుర్తించినట్లు సమాచారం.

ఏపీలో ఒకటి, రెండు చోట్ల

## భారీ వర్షాలు పడే అవకాశం



విశాఖపట్టణం: ఏపీలో ఒకటి, రెండు చోట్ల భారీగా వర్షాలు పడే అవకాశం ఉందని విశాఖపట్టణంలోని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.

నైరుతి బంగాళాఖాతాన్ని ఆనుకుని తీవ్ర అల్పపీడనం ఏర్పడిందని, దీని ప్రభావంతో కోస్తా అంతటా విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపారు.

అంతేగాక ఒకటి, రెండు చోట్ల భారీగా వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. కాగా... తీరం వెంబడి గంటలకు 40-45 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం తెలిపింది.

## ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు పోరాడుదాం

**ఆసియాన్ సదస్సులో ప్రధాని మోదీ**


మనీలా: ఉగ్రవాదంతో భారత్ తీవ్ర ఇబ్బందులు పడుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. మంగళవారం ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జరిగిన ఆసియాన్ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు అన్ని దేశాలు తరువాయి 2లో







## టేకిట్ ఈజీ



విల్లాలు... ఫామ్ హౌస్‌లు సంపాదించారు సరే !! ఒక్క నేలమాళిగైనా మనకుందా చెప్పండి !!

## లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్లకు రూ. 8,650 కోట్లు కేటాయింపు

- నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దుతాం
- మెట్రో వాటర్‌బోర్డ్ పనుల్లో జాప్యం లేదు
- రాష్ట్ర మంత్రి కేటీఆర్

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌పై భారం పడకుండా త్వరలో లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్ళను కట్టబోతున్నామని, ఇందుకు రూ. 8,650 కోట్లను తరువాయి 2లో



## తెలంగాణలో నిరుద్యోగుల శాతం తగ్గింది



**ఎమ్మెల్యే గాదరి**

హైదరాబాద్ : తెలంగాణలో నిరుద్యోగుల శాతం తగ్గిందని ఇటీవలే కేంద్ర కార్మిక శాఖ నివేదిక ఇచ్చిందని టీఆర్ఎస్ ఎమ్మెల్యే గాదరి కిషోర్ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై లఘు చర్చ సందర్భంగా శాసనసభలో కిషోర్ మాట్లాడారు. ఇప్పటి వరకు ప్రభుత్వం 36,806 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చిందన్నారు. 28,660 పోస్టులను భర్తీ చేసినట్లు చెప్పారు. పోలీసు శాఖలో 10,449 పోస్టులను భర్తీ చేశామని తెలిపారు. ప్రభుత్వ తరువాయి 2లో

# సింహాద్రి అవార్డ్స్-2017 విజేతలు వీరే..!

## - ముగిసిన పెతకంశెట్టి అప్పల నరసింహం స్మారక పౌరాణిక పద్య నాటక పోటీ



ఉత్తమ ప్రదర్శనగా రూ. 15 వేలు నగదు పారితోషికం, రోలింగ్ షీల్డ్, జ్ఞాపిక గెల్చుకున్న 'ద్రౌపదీ స్వయంవరం' బృందం

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, సింహాచలం దేవస్థానం సంయుక్త సౌజన్యంతో దివంగత మాజీ పార్లమెంటు సభ్యులు పెతకంశెట్టి అప్పల నరసింహం స్మారకార్థం శ్రీ సాయి శ్రీనివాస కల్చరల్ అసోసియేషన్ కళాభారతి ఆడిటోరియంలో మూడు రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఉభయ తెలుగు రాష్ట్రాల పౌరాణిక పద్య పోటీలు ఆదివారం అర్ధ రాత్రి ముగిశాయి. మూడో రోజైన సోమవారం 'మాయా బజార్', 'ద్రౌపదీ స్వయంవరం' ప్రదర్శనలు పోటీపడ్డాయి. 'మహానటి' కె. విజయ లక్ష్మి, కె. పుల్లారావు, ఎన్. శివరామ నాయుడు ఈ పోటీలకు నిర్ణేతలుగా వ్యవహరించారు. హోరా హోరీగా సాగిన 'సింహాద్రి అవార్డులు-2017' రోలింగ్ ట్రోఫీతో పాటు ఉత్తమ ప్రదర్శనగా విజయనగరానికి చెందిన శ్రీ శ్యామలాంబ ఫైన్ ఆర్ట్స్ బృందం 15వేల రూపాయల ప్రదర్శనా పారితోషికం, ఉత్తమ ప్రదర్శన పారితోషికంగా 15వేల రూపాయల నగదు, రోలింగ్ షీల్డ్, జ్ఞాపికతోపాటు ఈ నాటకానికి ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, ఉత్తమ సంగీత దర్శకత్వం కేటగిరీలలో అవార్డుల పంట పండింది. ఉత్తమ ద్వితీయ ప్రదర్శనగా 'పాదుకా పట్టాభిషేకం' ఎంపికై 10వేల రూపాయల నగదు బహుమతి గెల్చుకుంది.

నిర్వాహకుల తరపున శ్రీ సాయి శ్రీనివాస కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు మద్దూరి సుబ్రహ్మణ్యం, కార్యదర్శి బీవీఎన్ పాత్రో, నంది పురస్కార గ్రహీత వంకాయల మారుతీ ప్రసాద్, ముఖ్య అతిథి కళా ఆస్పత్రి వైద్య సంచాలకులు డాక్టర్ పీవీ రమణ మూర్తి, మాతా రికార్డింగ్ కంపెనీ అధినేత నాగభూషణం, కలియుగ అర్జునుడు బిరుదాంకితుడు కురిటి సత్యం నాయుడు, ప్రముఖ రంగస్థల నటుడు యడ్ల గోపాలరావు, ఉత్తరాంధ్ర పౌరాణిక కళాకారుల సంఘం అధ్యక్షులు బడే శ్రీరాములు నాయుడు, కార్యదర్శి మెట్టా దామెదరం తదితరుల చేతుల మీదుగా పురస్కార ప్రదానం జరిగింది.

ముఖ్య అతిథి డాక్టర్ పీవీ రమణ మూర్తి మాట్లాడుతూ నంది అవార్డులు, గరుడ అవార్డులకు ఏమాత్రం తీసిపోకుండా వైభవంగా 'సింహాద్రి' అవార్డుల నిర్వహణ, విజేతలకు బహుమతి ప్రదానం చూస్తుంటే పౌరాణిక పద్య నాటకం మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించు కుందనిపిస్తోందన్నారు. పల్లెటూరి నుంచి వచ్చిన తాను బాల్యంలో ఏడాదికొకసారి మూడు రోజులపాటు నిర్వహించే పౌరాణిక పద్యనాటక ప్రదర్శనల కోసం 365రోజులు నిరీక్షించే వాడినన్నారు. పౌరాణిక పద్య నాటకంపైనిరంతరాయంగా కృషి చేస్తున్న సంస్థల వల్ల ఇప్పుడు విశాఖ వంటి సాంస్కృతిక ప్రాధాన్యత ఉన్న నగరాల్లో 365 రోజులూ పౌరాణిక పద్య నాటకం ఎక్కడో చోట వినిపిస్తుంది, కనిపిస్తుంది. ఇది నాటకరంగ కళాకారులకు, అభిమానులకు శుభమే అన్నారు.

విజేతలు వీరే..!

ఉత్తమ బాల నటుడు (చిరు సాయి) భక్త ప్రహ్లాద, జ్యూరీ అవార్డు డి. అచ్యుత కుమారి (శశిరేఖ-మాయాబజార్),ఉత్తమ ఆహార్యం పాదుకా పట్టాభిషేకం, ఉత్తమ సంగీతం కంది త్రినాథ్ (ద్రౌపదీ స్వయంవరం), ఉత్తమ హాస్య నటుడు (లక్ష్మణ కుమారుడు -మాయాబజర్), ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్ట్ దశరథుడు (పాదుకా పట్టాభిషేకం), ఉత్తమ నటి కేవీ పద్మావతి (ద్రౌపది- ద్రౌపదీ స్వయంవరం), ఉత్తమ నటుడు చిరువేలు శాంతయ్య (శ్రీరాముడు-పాదుకా పట్టాభిషేకం), ఉత్తమ దర్శకుడు కేజీఆర్ గాంధీ ( ద్రౌపదీ స్వయంవరం), ఉత్తమ ద్వితీయ ప్రదర్శనగా సుమిత్ర యూత్ అసోసియేషన్ ఖమ్మం బృందం ప్రదర్శించిన పాదుకా పట్టాభిషేకం ఎంపికై 10వేల రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతి, జ్ఞాపిక గెలుచుకుంది.

# శ్రమ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కుల ప్రజాధ్వని



ఆలమూరు : స్థానిక శ్రమ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆలమూరు మండల పరిధి నర్సిపూడి హైస్కూల్ లోని, అలాగే మండల కేంద్రం, కపిలేశ్వరపురం శ్రీ సర్వారాయ జెడ్.పి. హైస్కూల్‌లోని సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ మారుతున్న పోటీ ప్రపంచంలో విద్య చాలా విలువైందన్నారు. ముఖ్యంగా బాలికలు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి విద్యకు ప్రతీ ఒక్కరూ ప్రోత్సాహించాలని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే సూక్తిని నిజం చేయుటకు బాలబాలికలు అందరూ విలువలతో కూడినవిద్యను అభ్యసించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సిపూడి హైస్కూల్ హెచ్.ఎమ్. ఎన్.వి.ఎస్.ఆర్.ఎస్. కామేశ్వరి, ఎస్.ఎమ్.సి. కమిటీ ఛైర్మన్ నాగ మల్లేశ్వరరావు, గ్రామ పెద్దలు చల్లా సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొనగా సర్వారాయ జెడ్.పి. స్కూల్ హెచ్.ఎమ్. ఎం.వెంకట్రాజు, ఉపాధ్యాయులతో పాటు శ్రమ సంస్థ ప్రతినిధులు జి.వి.ఆర్. దుర్గాదేవి, నాగేశ్వరి, వై.రమణయ్య, టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# చంద్రన్న భీమా పేదల పాలిట వరం

మాకవరపాలెం : ప్రభుత్వం నూతనంగా అమలుచేస్తున్న చంద్రన్న భీమా పథకం పేదల పాలిట వరంలా మారిందని మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు, పాపయ్యపాలెం జాజిగెడ్డ జలాశయం -2 ఛైర్మన్ రుత్తల రమణమ్మ అన్నారు. మండలంలోని పాపయ్యపాలెం పంచాయితీ బుచ్చన్నపాలెంలో చంద్రన్న భీమా బాండ్లు అందించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.15లకే భీమా సదుపాయం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పనులకు వెనుకంజ వేయకుండా, రాష్ట్రాభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని టిడిపి సీనియర్ నాయకులు రుత్తల వెంకటరమణ అన్నారు. లోటు బడ్జెట్ ఉన్నా అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తున్నారని, అర్హులకు టిడిపి ప్రభుత్వంలోనే న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

వచ్చే ఏడాది జన్మభూమి కార్యక్రమంలో భాగంగా అర్హులం దరికీ రేషన్‌కార్డులు అందిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# దుకాణాలు వేయకూడదనటం దారుణం - సిఐటియు

విశాఖపట్నం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ వస్తారని కావున తోపుడు బండ్లు, చిల్లర వర్తకులు ఎవరూ రేపటి నుండి నాల్గు రోజులు పాటు దుకాణాలు వేయకూడదని జివిఎంసి అధికారులు ఆదేశాలు జారీ చేయడం అత్యంత దారుణం అని సిఐటియు పేర్కొంది. చంద్రబాబు వస్తే విశాఖ ప్రజలు బ్రతకకూడదా అని అన్నారు. ఏం నష్టం అని అడిగారు. ఇటువంటి దుర్మార్గమైన విధానాలను రద్దు చేయాలని చంద్రబాబు ప్రభుత్వాన్ని, జివిఎంసి అధికారులను సిఐటియు డిమాండ్ చేస్తుంది. ఈ సందర్భంగా కంచరపాలెం తోపుడు బండ్లు కార్మికుల సమావేశంలో సిఐటియు సెక్రటరీ ఓ.అప్పారావు నాయకులు .పి.రామారావు, పూర్ణ, నంద, రమణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ నాయకులు గృహ నిర్బంధం

ఆలమూరు : సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనే డిమాండుతో ఈ నెల 17న నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొనకుండా ఆలమూరు మండల యుటిఎఫ్ శాఖ ప్రతినిధులు వై.వి.రమణ, కె.మనోజ్‌కుమార్‌లను మంగళవారం ఆలమూరు పోలీసులు అరెస్ట్‌చేసి గృహనిర్బంధం చేసారు. ఈ చర్యపై పలు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

# ఘనంగా గాయత్రి హెూమం

పరవాడ: పరవాడ మండలం వెన్నలపాలెం గ్రామంలో హనుమాన్ కోనలీలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామాల్లో సంతోషం మరియు మరింత వర్షం పాడాలనీ కోరికలో గాయత్రి హెూమం చెయడం జరిగింది. 120 మంది ప్రజలు ఈ హెూమంలో పోల్గోన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నెలపైడితల్లి, రెడ్డిసత్యవేణి మరియు సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## చాచా నెహ్రూ బాటలో నడవాలి

- ఎస్ చంద్రమౌళి

విశాఖపట్నం : నేటి తరం విద్యార్థులు చాచా నెహ్రూ బాటలో నడవాలని రింగురోడ్డు నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ ఎస్ చంద్రమౌళి అన్నారు. మంగళవారం బాలల దినోత్సవం పురస్కరించుకుని పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత తొలి ప్రధాని భారతరత్న జవహర్‌లాల్ నెహ్రూ చక్కటి విదేశాంగవిధానాన్ని అవలంబించి స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటారని, దేశవ్యాప్తంగా అన్ని రాజధానులలో ఫిల్మ్ ఫెస్టివల్స్ కూడా ఏర్పాటు చేస్తారని అన్నారు.

# ఘనంగా కాపు వనసమారాధన

## రిజర్వేషన్లు సాధించేవరకు వెనుకడుగువేసేదిలేదు : ముద్రగడ పద్మనాభం



రావులపాలెం: కార్తీకమాస సందర్భంగా రావులపాలెంలో కాపు సామాజిక వర్గీయులు ఏర్పాటుచేసిన "వనసమారాధన మహోత్సవం" సంఘ అధ్యక్షుడు నందం వీరవెంకటసత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. మంగళవారం స్థానిక శ్రీ కృష్ణదేవరాయ కాపు కళ్యాణమండప ఆవరణలో జరిగిన కాపు వన సమారాధనకు ముఖ్యఅతిథిగా కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంనందు ముద్రగడ పద్మనాభం మాట్లాడుతూ ముందుగా కాపు కుటుంబీకులకు కార్తీక వనసమారాధన శుభాకాంక్షలు తెలిపారు. ఏ జాతైతే తమ హక్కులకోసం పోరాడకుండా ఉంటుందో ఆ జాతి కనుమరుగవుతుందని డా॥బి.ఆర్. అంబేద్కర్ చెప్పిన విధంగా ప్రతి ఒక్కరూ తమ హక్కుల కోసం పోరాడాలని ఆయన అన్నారు. నేను గానీ, మన జాతిగానీ ఈ కార్యాచరణతోనే ముందుకు వెళుతున్నామని అన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వాలు ఇందుకు లేనిపోని ఆటంకాలు సృష్టిస్తూ ప్రజల్లో భయోత్పాతం సృష్టించడం ద్వారా కాపువర్గాన్ని అవహేళన చేయడం తగదని అన్నారు. బ్రిటీష్ ప్రభుత్వంలో కాపు రిజర్వేషన్లు తొలగించాలని అప్పటి పాలకులు ప్రయత్నించగా డా॥ బి.ఆర్. అంబేద్కర్ రౌండ్‌టేబుల్ సమావేశంలో కాపులు వెనుకబడియున్నారని, కాపుజాతికి రిజర్వేషన్లు పోకుండా కాపాడిని మహనీయుడని ఆయన కొనియాడారు. స్వాతంత్ర్యానంతరం తొలగించిన రిజర్వేషన్‌ను ప్రత్యేక జివో ద్వారా అప్పటి ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పునరుద్ధరించారని, తద్వారా అట్టినిర్ణయాల వల్ల ఎన్నో లక్షల మంది ఉన్నతవిద్యలు, ఉద్యోగాలు పొందగలిగారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కాపుజాతికి చేసిన మేలుకు గుర్తింపుగా డా॥అంబేద్కర్ విగ్రహాన్ని కిర్లంపూడి కాపుల వీధిలో ఏర్పాటుచేసి ఋణం తీర్చుకునే అవకాశం నాకు దక్కిందని, ఇదేవిధంగా తనతో ప్రారంభమైన మార్పు రాష్ట్ర వ్యాప్తంగా ప్రయాణం చేయాలని ఆయన కోరారు. ప్రతీ గ్రామంలో కాపుల వీధుల్లోఅంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటుచేసి ఆ ఘనత చాటుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కాపుఉద్యమ జెఎసి నాయకులు ఆకుల రామకృష్ణ, కల్వకొలను తాతాజీ, తదితరులు మాట్లాడుతూ పదవులు ఉన్నా, లేకపోయినా నిరంతరం జాతికోసం పోరాటాలు జరిపి వెన్నంటి ఉండేవారికే కాపుజాతి మద్దతు పలకాలని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వనసమారాధనకు కాపువర్గీయులు కుటుంబసమేతంగా హజరవ్వగా, కార్యక్రమంలో ఏర్పాటుచేసిన సంగీతవిభావరి పలువురిని అలరించాయి. కాపు జెఎసి ప్రతినిధులు ఆకుల రామకృష్ణ, కల్వకొలను తాతాజీ, నల్లా పవన్, ఆర్.వి.సుబ్బారావు, ఆరేటి ప్రకాశరావు, నల్లా విష్ణు ,సాధనాల శ్రీనివాసు, బండారు శ్రీనివాసు, సలాది రామకృష్ణ, రాచకొండ శ్రీనివాసు, ఆకుల శ్రీనివాసు తదితరులు హాజరయ్యారు.

మొదటి పేజీ తరువాయి

## ఒప్పందం తప్పనిసరి

భవిష్యత్తులో వారికి ఇవ్వవద్దని అధికారులను ఆదేశించారు. అలాగే, అధికారులను ప్రాంతాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు మంత్రి అఖిలప్రియ. లైఫ్ జాకెట్లను టూరిజం శాఖ సరఫరా చేస్తున్నా బోటు ప్రయాణీకులకు ఎందుకు అందించడం లేదని నిలదీశారు. అలాగే బోటు ఆపరేటర్లు అందరూ టూరిజం శాఖతో ఒప్పందం చేసుకోవాల్సిందేనని అఖిలప్రియ తేల్చి చెప్పారు.

ఇరిగేషన్ శాఖ ఇచ్చిన అనుమతితో విహార యాత్రలకు బోట్లను నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. బోటు ప్రమాదంపై కృష్ణా జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి మంగళవారం నివేదిక అందించారు. పరిమితిని మించి ప్రయాణీకులను ఎక్కించడం వల్లే ప్రమాదం జరిగిందని ఆ నివేదికలో పేర్కొన్నారు. బోటు నడిపిన వ్యక్తికి దీనిని నడిపేందుకు లైసెన్స్ లేదని చెప్పారు. నీటి భద్రతా సమావేశాలను నిర్వహించాలని నివేదికలో కలెక్టర్ సూచించారు. బోటును ఒక్కసారిగా మలుపు తిప్పడంతో అది అదుపుతప్పి తిరగబడిందని కలెక్టర్ తన నివేదికలో పేర్కొన్నారు. బోటింగ్ సంస్థకు ఎలాంటి అనుమతులు లేవన్నారు.

## మరోసారి తగ్గనున్న జీఎస్టీ రేట్లు?

విధానపరమైన సరళీకరణకు పరిధి ఉన్నంత వరకు హేతుబద్ధీకరణ ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుంది' అని జైట్లీ తెలిపారు.

గత వారం జరిగిన జీఎస్టీ మండలి కమిటీ సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం 28శాతం శ్లాబులో ఉన్న 178 వస్తువులను ఆ శ్లాబు నుంచి తప్పించి 18 శాతం శ్లాబులోకి మార్చారు. పన్ను భారంతో సతమవుతున్న వినియోగదారులకు వూరట కలిగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. వినియోగదారులకు భారం కాకుండా ఉండేందుకు జీఎస్టీ పన్ను రేట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు జైట్లీ పేర్కొన్నారు.

## మోడీ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ భారత్‌కు బుల్లెట్ రైలు

కూడా అభివృద్ధి చేస్తోంది. అందులో భాగంగా హైస్పీడ్ రైలు కారిడార్స్‌ను తీసుకు వస్తోంది. వీటినే బుల్లెట్ రైళ్లు అంటారు. ముంబై - అహ్మదాబాద్ హైస్పీడ్ రైలు ప్రాజెక్టును ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోంది. ప్రజల భద్రత, వేగం, ఉన్నతమైన సేవల కోసం దీనిని అందుబాటులోకి తీసుకు వస్తుంది. ఈ ప్రాజెక్టు భారత దేశాన్ని ఇంటర్నేషనల్ లీడర్‌గా నిలబెట్టేందుకు ఉపయోగపడుతుంది. ఎప్పటికి అప్పుడు వచ్చే కొత్త టెక్నాలజీని తీసుకు రావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ప్రతిఘటన కనిపిస్తుంటుంది. కానీ చరిత్రను చూస్తే మాత్రం కొత్త టెక్నాలజీ, ముందుచూపు వల్ల దేశానికి ఎంతో మేలు జరిగినట్లుగా కనిపిస్తోంది. ఉదాహరణకు, 1968 రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలును చాలామంది విమర్శించారు. రైల్వే బోర్డు చైర్మన్ కూడా దానిని వ్యతిరేకించారు. అలాంటివి భారత్‌ను వెనక్కి నెట్టుతాయి. కానీ ఇప్పుడు అదే రైలులో చాలామంది ప్రయాణిస్తున్నారు.

## లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్లకు రూ. 8,650 కోట్లు కేటాయింపు

ప్రభుత్వం కేటాయించిందని రాష్ట్ర మంత్రి కే. తారకరామారావు పేర్కొన్నారు. మంగళవారం అసెంబ్లీలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ.. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు. అలాగే హైదరాబాద్‌లో మంచి నీటి కొరత లేకుండా చేశామని, మంచినీటి సరఫరా విషయంలో పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మెట్రో వాటర్ బోర్డు పనుల్లో ఏమాత్రం జాప్యం లేదని మంత్రి అన్నారు.

## తెలంగాణలో నిరుద్యోగుల శాతం తగ్గింది

ఉద్యోగాల కల్పనపై బీజేపీ మొసలికన్నీరు కారుస్తుందని మండిపడ్డారు. 2 లక్షల 50 వేల ఉద్యోగాలు ఇస్తామన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి..15 వేల ఉద్యోగాలను కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 4 లక్షల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందన్నారు. టీఎస్‌పీఎస్సీ నిజాయితీగా పని చేస్తుందని స్పష్టం చేశారు. నోట్ల రద్దు తర్వాత ఉపాధి అవకాశాలు తగ్గాయని కిషోర్ పేర్కొన్నారు.

## రైతు సదస్సుకు సర్వం సిద్ధం

వ్యవసాయ రంగంలో అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను ఈ సదస్సులో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సులో వ్యవసాయ, మత్స, ఉద్యానవన, పశు సంవర్థక శాఖల నుంచి 45 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో ప్రపంచ నిపుణులందరూ పాల్గొని వారి వారి సూచనలు, సలహాలు ప్రకటించడం జరుగుతుందన్నారు. హాకథాన్ నిర్వహించిన కాంపిటేషన్లో గెలుపొందిన రైతులతో రాష్ట్ర ప్రభుత్వం ఎంఓయు చేసుకుంటుందన్నారు. అదే విధంగా బిల్ మిలిందా గేట్స్‌తో కూడా ఎంఓయు జరుగుతుందన్నారు. పోలవరం ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రైతు సంక్షేమం ద్వారా రాష్ట్రాభివృద్ధి సాధ్యమౌతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల అమలు గురించి వివరించారు. వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ ఈ సదస్సుకు అన్ని వ్యవసాయ యూనివర్శిటీల విసిలు, ఇక్రిశాట్ నుండి డైరెక్టర్ జనరల్, శాస్త్రవేత్తలు హాజరు కానున్నారని అన్నారు.

### అగ్రి హాకథాన్‌ను విజయవంతం చేయాలి
### అధికారులు సమన్వయంతో పని చేయాలి
### జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్

అగ్రిహాకథాన్‌ను విజయవంతం చేయడానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించి సదస్సులో ఏర్పాట్లపై సమీక్షించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ప్రతి నిమిషం అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్యూటీ పాసులతో చక్కగా ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. వేదిక వద్ద ప్రథమ చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేసి సీనియర్ మెడికల్ అధికారులను, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. సిఐఐ అధికారులతో సమన్వయంగా పని చేసి వారి వారి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పార్కింగ్ స్థలంలో వాహనాలు వరుస క్రమంలో ఉంచాలన్నారు. డెలిగేట్లకు భోజన ఏర్పాట్లు వద్ద హెూటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులను వేస్తున్నామని, వారికి ఐడీ కార్డులను జారీ చేయాలన్నారు. మూడు రోజుల పాటు అధికారులు ఎలాంటి లోటుపాట్లకు తావీయకుండా అనుక్షణం అప్రమత్తంగా వుంటూ కార్యక్రమాన్ని జయప్రదం గావించాలన్నారు.

ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ జి. సృజన, వ్యవసాయ శాఖ డైరెక్టర్ జవహర్, అదనపు సీపీ ఫకీరప్ప, జిల్లా అధికారులు హాజరైనారు.

## ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు పోరాడుదాం

సహకరించాల్సిందిగా ఈ సందర్భంగా ఆయన ఆసియా దేశాధినేతలను కోరారు. ఉగ్రవాదంతో మేము ఇబ్బందులు పడుతున్నాం. ఉగ్రవాదాన్ని నియంత్రించేందుకు ఏకమవ్వాల్సిన సమయం వచ్చింది అని మోదీ పేర్కొన్నారు. ఆసియాన్ దేశాలతో భారత్ బంధాలు పూర్వం నుంచీ ఉన్నాయి.. వాటిని మరింత బలోపేతం చేసుకోవాలని భావిస్తున్నాం ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా ఆసియా దేశాధినేతలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చే ఏడాది భారత్‌లో జరగనున్న గణతంత్ర వేడుకలకు ఆహ్వానించారు.125కోట్ల మంది భారతీయులు 2018 రిపబ్లిక్ వేడుకల్లో ఆసియా దేశాధినేతలు ప్రత్యేక అతిథులుగా పాల్గొనాలని ఎదురుచూస్తున్నారు అని మోదీ పేర్కొన్నారు. థాయిలాండ్, వియత్నాం, ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, మయన్మార్, కాంబోడియా, లావోస్, బ్రూనే.. ఆగ్నేయాసియా దేశాల సంఘం(ఆసియాన్)లో సభ్యులుగా ఉన్నాయి.

# ఆరోగ్యవంతమైన జీవన విధానం ఎంతో అవసరం : ఎస్.పి. విశాల్ గున్ని

## ఘనంగా ప్రారంభమైన రోటరీ స్మార్ట్‌సిటి మధుమేహ వైద్య శిభిరం

కాకినాడ : ప్రతీఒక్కరు ఆరోగ్య వంతమైన జీవనాన్ని గడపడానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడంద్వారా ఆరోగ్యవంతమైన సమాజ ఆవిర్భావానికి దోహద పడుతుందని తూర్పుగోదావరి జిల్లా సూపరిండెంట్‌ఆఫ్ పోలీస్ విశాల్ గున్ని అన్నారు. రోటరీ స్మార్ట్‌సిటీ క్లబ్, ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ తూర్పుగోదావరి జిల్లా బ్రాంచ్ రంగరాయ మెడికల్ కాలలేజి, పి.ఆర్.కాలేజీల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం స్థానిక పి.ఆర్. కాలేజీ పూర్వవిద్యార్థుల సమావేశ మందిరంలో ప్రపంచ మధుమేహ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన అవగాహన మరియు మదుమేహ వైద్యపరీక్ష శిభిరాన్ని ఎస్.పి. విశాల్ గున్ని జ్యోతీప్రజ్వలనంచేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మధుమేహ పరీక్షలు నిర్వహించుకున్న వారందరికి ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ తూర్పుగోదావరి జిల్లా బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి డా. హరనాథరాజ ఆధ్వర్యంలో సుమారు 18మూలికల మిశ్రమంతో తయారుచేసిన పేక్రియాస్ స్టెమిలేటర్ హెర్బల్ మెడిసన్‌ను ఎస్.పి. చేతులమీదుగా ఉచితంగా అందజేసారు. అనంతరం సభను ఉద్దేశించి ఎస్.పి. విశాల్ గున్ని మాట్లాడుతూ జీవితంలో ఏదోఒక క్రీడ లేదా వ్యాయామం లేదా యోగా వంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించుకుంటూ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలన్న ఆకాంక్షను వ్యక్తంచేసారు.

# నేరాలు చేయడానికే ప్రభుత్వం

- లంచాలు మెక్కి బోట్లకు అనుమతి
- బాబు పాలనలో ప్రజల ప్రాణాలకు విలువ లేదు
-వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి కొయ్య ప్రసాదరెడ్డి



విశాఖపట్నం- రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడి నేరాలు నియంత్రించాల్సిన ప్రభుత్వమే ఇప్పుడు ఘోరమైన నేరాలు చేయిస్తోందని వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి కొయ్య ప్రసాదరెడ్డి మండిపడ్డారు. లంచాలు మెక్కి కృష్ణానదిలో బోట్లకు అనుమతులు ఇచ్చి 22 మంది ప్రాణాలు బలి తీసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. జగదాంబ వద్ద పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో పార్టీ నేతలు ఫక్కి దివాకర్, రొంగలి జగన్నాథంతో కలసి విలేకర్లతో మాట్లాడారు. చంద్రబాబు పాలనలో ప్రజల ప్రాణాలకు ఏమాత్రం విలువ లేదని ప్రసాదరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. రాజధానిలో సీఎం అక్రమ నివాసం పక్కనే 22 మంది జలసామాధి కావడానికి సీఎం చంద్రబాబు నాయుడు అవినీతే కారణమని ఆయన ఆరోపించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ అని పదే పదే గొప్పలు చెప్పుకునే చంద్రబాబు పర్యాటక శాఖ అధికారులున్న ఘాట్లోనే జరిగిన ప్రమాదానికి కారణం ఎవరో చెప్పాలని డిమాండ్ చేసారు. బోటు ప్రమాదానికి కారకగులెవరని ప్రజలు నిలదీస్తుంటే చంద్రబాబు మాత్రం నోరు మెదపడం లేదని, చర్యలు తీసుకుంటామని ప్రకటనలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎవరి మీద చర్యలు తీసుకుంటుంది..? సీఎం మీదా, పర్యాటక శాఖ మంత్రి మీదా, అధికారులు మీదా..? ఎవరి మీద చర్యలు తీసుకుంటారు.. ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ప్రసాదరెడ్డి నిలదీసారు. గోదావరి పుష్కరాల్లో 29 మందిని పొట్టన పెట్టుకన్న ఘటనలో ఇప్పటి వరకు ఎవరి మీద చర్యలు తీసుకున్నారో చెప్పాలని డిమాండ్ చేసారు. కిందిస్థాయి అధికారుల నుంచి పై స్థాయి వరకు అంతా లంచాలు మెక్కి బోట్లకు అనుమతి ఇస్తున్నారని ఆరోపించారు. తహసీల్దార్ వనజాక్షి, రిషితేశ్వరి మృతి వంటి ఘటనల్లో ఇప్పటి వరకు ఏ ఒక్కరిపైనా చర్యలు తీసుకోకుండా చంద్రబాబు ప్రజలను మభ్య పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని చైతన్య, నారాయణ కాలేజీల్లో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే కాలేజీ యాజమాన్యాలపై చర్యలు తీసుకునే దమ్ములేని దద్దమ్మ ప్రభుత్వమని ఆయన మండిపడ్డారు. విశాఖలో లక్షల ఎకరాల భూమి కబ్జా చేసిన వారిపైనా, గంజాయి సాగు చేస్తున్న వారిపైనా ఏ చర్యలు తీసుకోపోవడానికి ప్రభుత్వం కారణం కాదా అని ప్రసాదరెడ్డి ప్రశ్నించారు. చట్టాలను నిర్భీతిగా యథేచ్ఛగా ఉల్లంఘిస్తుంటే ఏ చర్యలు తీసుకోపోవడానికి ప్రభుత్వం ఉంటుందా అని ఆయన నిలదీసారు. ఇలాంటి ప్రభుత్వం ఒక్కరోజైనా సరే అధికారంలోకి ఉండటానికి హక్కు ఉందా అని ఆయన ప్రశ్నించారు. బోటు ప్రమాదానికి కారణమైన పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ నైతిక బాధ్యత వహించి మంత్రి పదవికి రాజీనామా చేయాలని డీమాండ్ చేసారు.

# సింహాద్రినాధుని వరాహ పుష్కరణిలో 19న పోలిపాడ్యమి



సింహాచలం : సింహాద్రినాధుని వరాహ పుష్కరణిలో 19న పోలిపాడ్యమి కార్యక్రమాం నిర్వహించేందుకు దేవస్థానము అధికారులు ఏర్పాట్లను ప్రారంభించారు. కార్తీకమాసం చివరి రోజున పోలిపాడ్యమి దీపోత్సవానికి తెల్లవారు జాము నుండి మహిళలు, యువతులు, వృద్ధులు భక్తిశ్రద్ధలతో పోలిపాడ్యమి దీపోత్సవాలలో పాల్గొని ఘనంగా పోలేరమ్మకు దీపాలు వదుల్తారు. అరటి దవ్వలోని నెయ్యిదీపాలు వెలిగించి వారి యొక్క కోర్కెలు తీర్చడానికి ఈ దీపోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ దీపోత్సవం వల్ల కోరిన కోర్కెలు తీరుతాయని మహిళలు ప్రగాఢ విశ్వాసం. రజక కుటుంబంలో పుట్టిన ఓ మహిళ భక్తిశ్రద్ధలతో దైవప్రార్థన చేస్తుండటంతో ఆమె స్వర్గానికి వెళ్లిన రోజుగా పరిగణించి కార్తీక మాసం చివర రోజైన పాడ్యమి రోజు పోలి పాడ్యమి ఉత్సవంగా ఘనంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భగవంతుని దృష్టిలో కులమత బేధాలు లేవని తెలియజెప్పేందుకు పోలిపాడ్యమి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. కార్తీక మాసం 30 రోజులు పూజలు చేసిన మహిళలంతా పోలి పాడ్యమిరోజున చెరువుల్లో దీపాలను వదలడం ద్వారా సుఖశాంతులు చేకూరుతాయన్నారు. అదేవిదంగా అర్చకులు, వేదపండితులు మొదలగు వారంతా ఈ పోలిపాడ్యమి విశేషాలు యువతులకు వివరించారు. పెళ్లికాని యువతులు, మహిళలు, వృద్ధులు పోలిపాడ్యమి రోజున కార్తీక దీపాలు వదలడానికి వేకువజామున పుష్కరణికి చేరుకొని భక్తిశ్ర ద్ధలతో అరటిదవ్వల్లో దీపాలు వెలిగిస్తారు. చెరువులో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండటానికి కట్టుదిట్టమైన ఏర్పట్లను చేయమని కార్య నిర్వహణాధికారి కోడూరి అచ్చుత రామచంద్రమోహన్ డిఇ మళ్ళీ స్వరరావుకు, ఎఇలు రాంబాబు, తాతాజీ, అప్పారావు, కుటుంబ రావులకు ఆదేశించారు.

## నేటి బాలలే రేపటి పౌరులుగా
# బాలలు భవిష్యత్తును తీర్చిదిద్దాలి



మాధవధార : నేటి బాలలే రేపటి పౌరులుగా తల్లిదండ్రులు, గురువులు బాద్యతలు తీసుకోని బాలలు భవిష్యత్తును తిర్చిదిద్దాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త సనపల చంద్రమౌళి అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం 41వ వార్డు జ్యోతినగర్‌లో ఉన్న సాయి శిరిష ఫౌండేషన్ ఆనాధ బాలల ఆశ్రమంలో ఉన్న బాలలకు సనపల చంద్రమౌళి బిస్కేట్స్, చాక్లైన్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి నేహ్రు చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. నేహ్రు ప్రదాన మంత్రి ఉండేకాలంలో దేశాన్ని ఎంతో అభివృద్ది చేసారని అన్నారు. అటువంటి నేహ్రు అడుగు జాడల్లో బాలలు నడవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పప్పల సునీత, కొండబాబు, పి.కృష్ణరావు, 41వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా ఈశ్వరరావు, చెంగల నాగరాజు, కృష్ణ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు రహమాన్ ఘన సన్మానం



ముస్లిం సోదరులను సన్మానించిన డాక్టర్ ఎస్.ఎ.రహమాన్

విశాఖపట్నం : శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల నుండి ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్లి వచ్చిన ముస్లిం సోదరులను వుడా మాజీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఎ.రహమాన్ ఘనంగా సన్మానించారు. ద్వారకానగర్‌లోని హోటల్ బుద్ధిల్ పార్కులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ రహమాన్ మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లడం పూర్వజన్మ సుకృతమని, ప్రతీ ముస్లిం తన జీవితంలో ఏదో ఒకరోజు హజ్ యాత్రకు వెళ్లాలని భావిస్తాడని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హజ్ యాత్రికులకు తగిన సదుపాయం కల్పించడంతో ఈ ఏడాది ఉత్తరాంధ్ర జిల్లాల నుండి వందల సంఖ్యలో హజ్ యాత్రకు వెళ్లి సంతృప్తికరంగాను, భక్తి భావంతోను తిరిగివచ్చారని తెలిపారు. హోటల్ బుద్ధిల్ పార్కులో ఏర్పాటు చేసిన విందు భోజనంలో హజ్ యాత్రికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. వెజ్, నాన్‌వెజ్ బిరియాని, ఇతర పసందైన వంటకాలను వడ్డించారు. ఈ సన్మానోత్సవంలో ఫజురుల్ రహమాన్, అబ్దుల్ చినరహమాన్, అహ్మదుల్లా ఖాన్, రహ్మతుల్లా ఖాన్, జఫ్రుల్లా, అలిజా, నబి, అనిష్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులను డాక్టర్ రహమాన్ ఘనంగా సత్కరించారు. అనంతరం విందు భోజనం ఏర్పాటు చేశారు. ముస్లింలు పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ముస్లిం మహిళలు కూడా పెద్దసంఖ్యలో ఈ సన్మానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. హజ్ యాత్రకు వెళ్లేవారు మక్కాలో 40 నుండి 45 రోజుల పాటు ప్రార్థనల్లో పాల్గొనాల్సి ఉంది.

## ఘనంగా భారత తొలి మాజీ ప్రధాని
# పండిట్ జవర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

-కన్నుల పండుగగా బాలల దిన్సోవం -ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శనలు



గాజువాక: పారిశ్రామిక ప్రాంతంలో భారత తొలి మాజీ ప్రధాని, శాంతి దూత, స్వర్గీయ పండిట్ జవర్‌లాల్ నెహ్రూ 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెహ్రూ జయంతి సందర్భంగా మంగళవారం పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని కన్నుల పండుగగా జరిగింది. ముందుగా నెహ్రూ చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పిల్లలకు మిఠాయిలను అందజేసారు. అనంతరం బాలలకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేసారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ఉపాద్యాయుల పిల్లలనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






**చైతన్య విద్యాలయంలో...** విద్యాలయం ఆవరణలో భారత మాజీ తొలి ప్రధాని, శాంతి దూత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 128వ జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత పాఠశాల ప్రిన్సిపాల్ జి. విజయలక్ష్మి నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాఠశాల పిల్లలకు మిఠాయిలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు పెద్దల పట్ల గౌరవం, క్రమశిక్షణ, అంకితభావం ఉన్నప్పుడే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని అన్నారు. చాచానెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టమని అందుచేత ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సంధర్భంగా విద్యార్దిని, విధ్యార్థులతో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురి ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రదర్శనలో ఉత్తమ విజేతలకు బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ గౌరీ శంకర్, ఉపాద్యాయులు, భానోజీరావు, ఉపాద్యాయినిలు అన్నపూర్ణ, ఆశ, పద్మ, స్వాతి, అనిత, అధిక సంఖ్యలో పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**సింధియా:** పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురంలోని డి.పి.యస్ కిడ్స్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా భారత తొలి మాజీ ప్రధాన మంత్రి, స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 128వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన స్మార్ట్ వైజాగ్ గ్రీన్ వైజాగ్ కార్యక్రమంలో మొక్కలను పంపిణీ చేసారు. ఎకేసి కాలనీలోని అనాథ పిల్లల ఆశ్రమము (జె.సి.హెూం)నకు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల సహాయ సహకారాలతో 220లీటర్ల ఫ్రిడ్జిను అందజేసారు. పిల్లలనుద్దేశించి పాఠశాల ఉపాద్యాయులు, ఉపాద్యాయినులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాలకు పన్నుల వసూలు
### మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ

యలమంచిలి రూరల్ : ఇకపై ఇంటి పన్నులతో పాటు ఖాళీ స్థలాలకు పన్నులు వసూలు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. ఖాళీ స్థలాలకు పన్నులు చెల్లించకపోతే అటువంటి స్థలాల్లో నిర్మాణం చేపట్ట దలచినప్పుడు వాటికి మున్సిపాలిటీ ప్లాన్‌అప్రోల్ మంజూరు చేయబోమన్నారు. ఒక వేళ మున్సిపాలిటీ ప్లాన్ అప్రోల్ పొందదలచుకుంటే పాత బకాయి మొత్తం చెల్లించినప్పుడే ప్లాన్ మంజూరు అవుతుందన్నారు.

# ఘనంగా జాతీయ గ్రంధాలయ వారోత్సవ స్వర్ణోత్సవాలు



అచ్యుతాపురం: అచ్యుతాపురం శాఖా గ్రంధా లయంలో మంగళవారం జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ముందుగా సర్పంచ్ ద్వారపురెడ్డి వెంకట లక్ష్మిబాబ్జీ జండా ఆవిష్కరణచేసి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తాహశీల్దార్ బి.రవికుమార్ మాట్లాడుతూ దేశానికి నెహ్రూ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయాదికారి డి.కోటేశ్వ్రరావు, విద్యార్దిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కన్న కొడుకునే కడతేర్చిన కసాయి తండ్రి



అనకాపల్లి : అనకాపల్లి విశాఖ జిల్లా అనకాపల్లి మండలం మారేడుపూడి లో దారుణం చోటుచేసుకుంది. భార్య, భర్త ల మద్య గొడవల కారణంగా మద్యం మత్తులో కన్న కొడుకునే ఓ కసాయి తండ్రి పొట్టనపెట్టుకున్నాడు. మంగళవారం ఈగల దినేష్ను కన్న తండ్రి బాబురావు గునపాంతో పొడిచి చంపాడ. దీంతో ఆ పసివాడు అక్కడిక్కడే ప్రాణాలు విడిచాడు.భార్యభర్తల మధ్య గత కొన్ని రోజులుగా మనస్పర్ధలు కారణంగా భార్య పార్వతి పుట్టినిల్లయిన కశింకోట మండలం పరవాడపాలెంలో ఉంటుంది.నిన్న తన తల్లితో కలిసి పరవాడపాలెంలో భార్యతో గొడవపడిన బాబూరావు కుమారుడు ధినేష్ని మారేడుపూడి తీసుకువచ్చాడు.ఈ రోజు ఉదయం మద్యం మత్తులో ఆడుకుంటున్న కొడుకుపై అతి పాశవికంగా గునపాంతో పొడిని చంపాడు.దీంతో అక్కడిక్కడే దినేష్ మ ృతిచెందాడు.కన్న కొడుకు మరణవార్త విన్న తల్లి పార్వతి కన్నీరుమున్నీరు గా విల పిస్తుంది. గ్రామస్థులంతా శోకసంద్రంలో మునిగిపోయారు. నిందితుడు బాబురావుని కఠినంగా శిక్షించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు రూరల్ సి.ఐ రామచంద్రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాఅన్నారు.

# ఎస్ఓఎస్ విలేజ్‌లో ఘనంగా బాలల దినోత్సవం



భీమునిపట్నం : భీమిలీలో గల ఎస్.ఓ.ఎస్. విలేజ్ లో బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు పలు కార్యక్రమాలు నిర్వహించారు పనికి రాని వ్యర్థ వస్తువు లతో ఆకర్షనీయమైన వస్తువులను తయారు చేయడం దానితో పాటు చిన్న పిల్లలకు ఆటలపోటీలు,పేద్ద పిల్లలకు వ్యాసరచన ,వివిధ పోటీలు నిర్వహించారు బాలల దినోత్సవం సందర్భంగా ఎస్.ఓ.ఎస్. దేశ స్థాయి క్రీడలు, సంస్కృతిక పోటీలకు తరంగ 2017 కు విశాఖపట్నం ఎస్.ఓ.ఎస్. బాల గ్రామం నుండి నలుగురు బాలురు ముగ్గురు బాలికలు ఎంపిక చేసి డిల్లీ కి పంపామని భీమునిపట్నం ఎస్.ఓ.ఎస్. విలేజ్ డైరెక్టర్ జి ఏ స్వామి తెలిపారు.ఆయన మాటలాడుతూ ఎస్ ఓ ఎస్ విలేజ్ లో బాలల ప్రతినిధులు తో బాలల కమిటి ఏర్పాటు చేసి వారికీ సంస్థ కార్యక్రమం లో బాగస్వామ్యం కలిపిస్తూ మానసిక పరిస్థితి ని పెంపొందిచేందుకు పలు కార్యక్రమాలు చెపడుతున్నామని అన్నారు.

అలాగే భీమిని పట్నం లో గల భవిత సెంటర్ లో బాలల దినోత్సవం సందర్భంగా భీమిలి టౌన్ అధ్యక్షులు గంటా నూకరాజు, సెక్రెటరీ సన్యాసినాయుడు, వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు స్వీట్స్ పంచి పెట్టారు.ఈ కార్యక్రమం లో భవిత సెంటర్ ఉపాధ్యాయులు ఎ.కేజియాకుమారి, ఎస్.ఎస్.ఎస్.కుమారి. టి.డి .పి. నాయకులు పి .యోగి ,ఎం .సంజీవ్ , ఆదర్శ హింది ప్రేమీ మండలి అధ్యక్షులు కె. ఎ న్. ఆ ర్. కె. కృ ష్ణా రా వు , క న క ల అప్పలనాయుడు , డక్కన్.శ్రీను ,అప్పికొండ నూకరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

## కళాశాల ప్రహరీకి నిధులు ఇవ్వండి

మాకవరపాలెం : స్థానిక జూనియర్ కళాశాలకు ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి అయ్యన్నపాత్రుడుకి జూనియర్ కళాశాల సిబ్బంది వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలకు ప్రహరీ లేకపోవడంతో రాత్రి వేళల్లో కొందరు వ్యక్తులు మద్యం సేవించి అక్కడే బాటిల్స్‌ను వదిలి పెడుతున్నారన్నారు.

## వ్యవసాయ భూముల గుండా
# ఎక్సిజిషన్ చేయు భూములు మినహాయింపు



అనకాపల్లి : అనకాపల్లి నుండి ఆనందపురం రోడ్డు ఇరువైపుల భూములను, అధికారులు, ఎక్సిజైషన్ చేస్తున్నారని, విలేకర్ల సమావేశంలో దాడి వీరభద్రరావు, పేర్కొన్నారు. నేషనల్ హైవే అధికారులు భూమి యొక్క విలువలను రోడ్డు డిజైన్ వివరాలు రైతులకు పూర్తి స్దాయిలో చెప్పాలని డిమాండ్ చేశారు. అనకాపల్లి వ్యవసాయ దారుల సంఘం అధ్యక్షులు వీరభద్రరావుని కలిసి, విన్నవించుకున్నారని, తెలిపారు. రోడ్డుకి ఆనుకుని ఉన్న, భూములు భూములని తీసుకుని కేవలం వ్యవసాయ భూముల గుండా ఎక్సిజైషన్ చేయు భూములను మినహాయింపు ఇవ్వాలని కోరారు. తప్పని పరిస్థితుల్లో, భూముల ధర ఎక్సిజైషన్ చేయు విస్తీర్ణం, రోడ్డు మరియు వంతెన, డిజైన్లను రైతులకు వివరించవలసిన బాధ్యత ఉందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.



**శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో 'అష్టదళ పద్మారాధన' (స్వర్ణ పుష్పార్చన) 108 స్వర్ణ పుష్పాలతో ప్రత్యేక పూజ మంగళవారం వరకు నిర్వహించుట జరిగింది. ఈ పూజలో నలుగురు ఉభయ దాతలు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక పూజ ప్రతీ మంగళవారం నిర్వహించ బడును. ఈ పూజకు కావలసిన పూజా సామగ్రిని దేవస్థానం వారే సమకూర్చు దురు. ఇతర వివరముల కొరకు 0891-2711725, 2566514 నెంబరులను సంప్రదించగలరు.**

# విజయభాను సంపాదకీయం

## సహనంతో సాధించాలె

గత దశాబ్దంన్నరలో చర్చలు అనేక దశలుగా సాగాయి. మాజీ కేంద్ర మంత్రి కె.సి. పంత్, కశ్మీర్‌లో ప్రస్తుతం గవర్నర్‌గా ఉన్న ఎన్.ఎన్. వోహ్రా గతంలో చర్చలకు ప్రాతినిధ్యం వహించారు. ముగ్గురు సభ్యుల కమిటీ కూడా కొంత కాలం చర్చలు జరిపింది. ఇప్పుడు దినేశ్వర్ శర్మ నియామకం కూడా ఇదే ప్రయత్నాలకు కొనసాగింపు. కశ్మీర్ సరిహద్దులో ఉన్న రాష్ట్రం. పక్కన పాకిస్థాన్ తీవ్రవాదాన్ని ఎగదోస్తున్నది. కశ్మీర్‌లో సాధారణ ప్రజలకు ప్రభుత్వ చర్యల పట్ల విశ్వసనీయత లేదు. ఈ పరిస్థితుల్లో శాంతి స్థాపనకు ఎంతో సహనంతో ప్రయత్నాలు జరుగాలె. రాత్రికి రాత్రే అద్భుతాలు జరుగవు. కానీ అంతిమంగా చర్చల ద్వారానే సమస్య పరిష్కారం అవుతుందనే స్పృహతో వ్యవహరించాలె.

రక్తమోడుతున్న కశ్మీర్ లోయలో శాంతిస్థాపన మరింత సంక్లిష్టంగా మారినట్టు కనిపిస్తున్నది. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి దినేశ్వర్ శర్మ కశ్మీర్ పర్యటన ఏ మాత్రం ఆశాజనకంగా జరుగలేదు. శర్మ గవర్నర్‌ను, ముఖ్యమంత్రిని కలుసుకోవడం సాధారణమే. ప్రతిపక్షమైన నేషనల్ కాన్ఫరెన్స్‌లో శర్మ పర్యటన పట్ల ఆసక్తి వ్యక్తం కాలేదు. శర్మ నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లాతో చర్చించారు. కానీ నేషనల్ కాన్ఫరెన్స్ ప్రతినిధి బృందం శర్మను కలువ లేదు. శర్మ ఒమర్ అబ్దుల్లాను కలిసింది వ్యక్తిగత స్థాయిలోనే అని నేషనల్ కాన్ఫరెన్స్ ప్రకటించింది. తమ నాయకుడు చర్చలలో పాల్గొన్నట్టు అంగీకరించడానికి కూడా నేషనల్ కాన్ఫరెన్స్ సంకోచిస్తున్నది. మొదట శర్మ కర్తవ్యమేమిటో స్పష్టం చేయాలని కాంగ్రెస్ ప్రతినిధి బృందం ప్రశ్నించింది. కశ్మీర్‌లో మూడు రోజుల పాటు మకాం వేసిన శర్మను దాదాపు డెబ్బయి ప్రతినిధి బృందాలు కలుసుకున్నట్టు చెబుతున్నారు. కానీ ఇవేవీ చెప్పుకోదగిన సంస్థలు కాదు. కశ్మీర్‌లో అశాంతిని సృష్టిస్తున్న వేర్పాటువాదులు ఎవరూ శర్మను కలుసుకోలేదు. వేర్పాటువాదులలో భిన్న వర్గాలున్నాయి. వీరిలో ఉదారవాదులు చర్చల పట్ల సుముఖంగా ఉంటారు. భారత్ పట్ల వ్యతిరేకతను ప్రదర్శించరు. ఇటువంటి వారిని కూడా కేంద్రం చర్చలలో భాగస్వాములను చేయలేకపోయింది. వేర్పాటువాదుల సంగతెట్లా ఉన్నా, సాధారణంగా కశ్మీర్‌లోయలోని వ్యాపార సంఘాలు, పర్యాటక సంస్థలు శాంతి చర్చలకు సముఖంగా ఉంటాయి. కానీ కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిని ఈ సం స్థలు కూడా శర్మను కలుసుకోకపోవడం ఆశ్చర్యకరం.

కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా వచ్చినప్పటికీ శర్మ పరిధి ఏమిటి, లక్ష్యమేమిటనేది మొదటి నుం చి అస్పష్టంగా ఉన్నది. కేంద్ర ప్రభుత్వం కశ్మీర్ విషయంలో ఎటువంటి విధానం అనుసరించదలుచుకున్నదనేది కశ్మీర్‌లోని రాజకీయ శక్తులకే కాదు, ఢిల్లీలోని రాజకీయ పక్షాలకు కూడా అర్థం కావడం లేదు. కొద్దికాలం కిందట మాజీ ప్రధాని మన్మోహ న్ సింగ్ నేతృత్వంలోని కాంగ్రెస్ బృందం కశ్మీర్‌లోయలో రెండు రోజులు పర్యటించినప్పుడు విశేష స్పందన కనిపించింది. ప్రతిపక్షాలతో పాటు, బార్ అసోసియేషన్, వాణిజ్య సంఘాలు, పర్యాటక సం ఘాలు ఆయనను కలుసుకున్నాయి. అనేక ప్రతిపాదనలు ముందుకు వచ్చాయి. దినేశ్వర్ శర్మ పర్యట న మాత్రం పెద్దగా స్పందన లేకుండానే గడిచింది. దినేశ్వర్ శర్మ నియామకం జరిగిన తరువాత కేంద్ర స్థాయిలో కొందరు మంత్రుల ప్రకటనలు తప్పుడు సంకేతాలు ఇచ్చాయనే అభిప్రాయం ఉన్నది. కేం ద్రం చర్చలను మొక్కుబడిగా సాగిస్తున్నదనే అభిప్రాయం ఏర్పడ్డది. అందువల్లనే చర్చలకు సుముఖంగా ఉండే తీవ్రవాద సంస్థలు కూడా వెనుకాడాయని అంటున్నారు. చర్చలకు రాజకీయవాదిని నియమిస్తే బాగుండేదనే సూచన కూడా ఉన్నది. దినేశ్వర్ శర్మ గూఢచార సంస్థ (ఐబీ) డైరెక్టర్‌గా పనిచేశారు. జాయింట్ డైరెక్టర్ హోదాలో ఇస్లామిక్ ఉగ్రవాదం విభాగానికి అధిపతిగా ఉన్నారు. జమ్ముకశ్మీర్‌లో సీఆర్‌పీఎఫ్ అధిపతిగా కూడా వ్యవహరించారు. కశ్మీర్ వ్యవహారాలపై శర్మకు అనుభవం ఉన్నది. మొదట శర్మ ఇచ్చే నివేదికను పరిశీలించిన తరువాత తదుపరి అడుగులు వేయాలని కేంద్రం భావిస్తున్నట్టు హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాటలను బట్టి తెలుస్తున్నది. అందువల్ల శర్మ పర్యటన నిరాసక్తంగా గడిచినప్పటికీ, విఫలమైందని ఈ దశలో చెప్పలేం.

దినేశ్వర్ శర్మను ప్రతినిధిగా పంపించినప్పటికీ కశ్మీర్‌లో కఠిన విధానం అనుసరించాలని ప్రధాని మోదీ ప్రభుత్వం నిర్ణయించిందనేది స్పష్టం. ఈ ఏడాది ఆపరేషన్ ఆలౌట్ అంటూ మిలిటెంట్ల ఏరివేత చర్య ప్రారంభించింది. ఈ ఏడాదిలో అక్టోబర్ నెల నాటికి 240 మిలిటెంట్ కార్యకలాపాలు చోటు చేసుకున్నాయి. 176 మంది మిలిటెంట్లు, 65 మంది భద్రతా సిబ్బంది, 65 మంది పౌరులు మరణించారు. 2016లో 322 మిలిటెంట్ కార్యకలాపాలు చోటు చేసుకున్నాయి. 150 మంది మిలిటెంట్లు, 82 మంది భద్రతా సిబ్బంది, 15 మంది పౌరులు మరణించారు.

## పేదలకు ట్రైసైకిళ్లు పంపిణీ

నర్సీపట్నం: నవ్య లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ స్టేడియంలో ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. వంట మాస్టారు గోవిందుకు రూ.50వేలు, ఒక పాస్టర్‌కి, మరొక పేదరాలికి ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు నరెడ్ల వెంకటేష్, కార్యదర్శి కుప్పిలి స్వామి, సభ్యులు కె.సోమిరెడ్డి, పూసర్ల సోమేశ్వరరావు, చందు, కౌన్సిలర్లు రుత్తల కృష్ణ, చెరుకూరి సత్యనారాయణ, జాలుమూరి బంగార్రాజు, రావాడ నాయుడు, వ్యాపార వేత్త వెలగా నారాయణరావు పాల్గొన్నారు.

## అగ్రిటెక్ సమావేశంపై విస్తృత ప్రచారం

నర్సీపట్నం: విశాఖపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరిగే అగ్రిటెక్ సమావేశానికి విస్తృత ప్రచారం చేస్తున్నామని వ్యవసాయశాఖ ఎక్స్‌టెన్సన్ అధికారి ఉష తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద వాల్‌పోస్టర్లు అతికించారు.

మండల నాయకులకు, కార్యకర్తలకు ఆమె సమాచారం అందజేశామని ఆమె తెలిపారు.

## టీడీపీ అభివృద్ధి కోసం పని చేయాలి

నాతవరం: టీడీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ అభివృద్ధి కోసం పని చేయాలని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ అన్నారు. మంగళవారం మర్రిపాలెం గ్రామంలో టీడీపీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ టీడీపీలో పని చేసే ప్రతీ కార్యకర్తకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. దీని కోసం కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఏదో ఆశించి టీడీపీ జెండా పట్టుకోరాదన్నారు.

టీడీపీ కార్యకర్తలకు, నాయకులకు పార్టీ తరపున సహాయసహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లటంతో పాటు వాటి అమలు తీరును ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, తాండవ రిజర్వాయర్ చైర్మన్ పారుపల్లి కొండబాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లాలం అబ్బారావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పి .వి .జి. రాజు 22వ వర్ధంతి

భీమునిపట్నం: స్థానిక పాత బస్ స్టాండ్ లో గల పూసపాటి విజయరామగజపతిరాజు 22 వ వర్ధంతి ఘనంగా జరిగింది. భీమిలి టి.డి.పి. టౌన్ అధ్యక్షులు గంటా నూకరాజు, గాడు సన్యాసినాయుడు విగ్రహానికి పూల మాలలు వేసి గణంగా నివాళులర్పించారు. ఇందులో టి.డి .పి. నాయకులు పి .యోగి ,ఎం .సంజీవ్ , ఆదర్శ్ హింది ప్రేమీ మండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్.కె.కృష్ణారావు,కనకల అప్పలనాయుడు , డక్కన్.శ్రీను ,అప్పికొండ నూకరాజు విద్యార్థులు.పాలుగున్నారు . అలాగే అప్పికొండవీధిలో గల విజయరామగజపతినగర్ కాలని లో అప్పికొండ. అప్పలనాయుడు,కనకల అప్పలనాయుడు ఆధ్వర్యంలో పూసపాటి విజయరామగజపతిరాజు 22 వ వర్ధంతి ఘనంగా జరిగింది. దీనికి టి.డి.పి. భీమిలిటౌన్ అధ్యక్షులు గంటా.నూకరాజు,గాడు సన్యాసినాయుడు లు ముఖ్య అతిధులు గా హాజరు అయి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గంటా.నూకరాజు మాటలాడుతూ పి .వి .జి.రాజు గారు చేసిన సేవల గురించి కొనియాడారు పెదల పెన్నిధి ,మకుటంలేని మహారాజు ఉత్తమ పార్లమెంటునుగా,విద్యావేత్త అని అన్నారు.అయన చేసిన సేవలను పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమం లో కోలనీ వాసులు టి.డి.పి.నాయుకులు కనకల.అప్పలనాయుడు ,అప్పికొండ నూకరాజు ,మొకర శంకర్ ,తదితరులు పాలుగున్నారు.

## మన్యంలో మౌలిక సదుపాయల కల్పనకు కృషి

కొయ్యూరు: మన్యంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లాలం భవానీ కోరారు.

మండలంలో రూ.13కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.11కోట్ల నిర్మించనున్న ఎంపిడిఒ కార్యాలయం భవనం పనులకు శంకుస్థాపనతో పాటు రూ.5లక్షలతో అల్లూరి కళామందిరం ఆధునీకరణ, మరో రూ.15లక్షలతో జెడ్పీ అతిధి గృహం అభివృద్ధి పనులు ఆమె ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ మన్యంలోని గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు.

జిల్లా పరిషత్ ద్వారా ఏ విధమైన సహకారం కావల్సి వచ్చినా అందుకు తాను ముందుంటానని హామీ ఇచ్చారు.

జిల్లాలోని రూ.350 కోట్లతో పాఠశాలల్లో వసతుల కల్పనకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కేజిబివిలు, ఉన్నత పాటశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా అదనపు వసతి, గ్రంధాలయ సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎం.మణికుమారి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎంవివిఎస్.ప్రసాద్, ఎంపిపి జి.సత్య నారాయణ, జెడ్పీటీసీ జి.శ్రీరామ్మూర్తి, నాయకులు దుచ్చరి చిట్టిబాబు, బి.విజయరాణి, కె.రామ్మూర్తి, వై.వరహాలబాబు, తహసీల్దార్ రమాదేవి, ఎంపిడిఒ ఇమ్మానుయేలు, ఈవోపిఆర్‌డి వరలక్ష్మి, ఐసిడిఎస్ పివో గౌతమి, వివిధ ఇంజనీరింగ్ విభాగ జేఈలు సుబ్బారావు, రామకృష్ణ, బసవేశ్వరరావు, విశ్వతేజ, సర్పంచ్‌లు ఎంపిటిసి సభ్యులు, టీడీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

రోలుగుంట: మోటారు సైకిల్ అదుపు తప్పి జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన సోమవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత రోలుగుంట మండలం బుచ్చెంపేట వద్ద జరిగింది.

శరభవరానికి చెందిన తంగేటి రమణ, బుచ్చెంపేటకు చెందిన బండి అర్జున సోమవారం రాత్రి బైక్‌పై నర్సీపట్నం వెళ్లి రాత్రి ఏడు గంటల ప్రాంతంలో తిరిగి శరభవరం వస్తున్నారు. బుచ్చెంపేట సమీపానికి వచ్చేసరికి బండి అదుపు తప్పి రోడ్డుపై పడిపోయింది. దీంతో మోటారు సైకిల్ వెనుక కూర్చున్న మండి అర్జున(43) తలకు బలమైన గాయం తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు. మోటారు సైకిల్ నడుపుతున్న రమణ(32) తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండటంతో స్థానికులు కేజిహెచ్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన

భీమునిపట్నం: స్థానిక పోలీసు స్టేషన్ వద్ద అప్పికొండ వీధి విజయరామగజపతి నగర్ కాలని వాసులు ఆందోళన చేపెట్టారు. కాలని లో గుర్తు తెలియని వారు వచ్చి కాలని వాసులను బెదిరిస్తున్నారని వారిని అడిగి తే ఈ స్థలం మాది మేము కొన్నాం మీరు ఏమిచేస్తారో చేసుకోండి అని బెదిరింపులు చేస్తున్నారని పోలీసులు వద్దకి వెళ్లి విన్నవించుకున్న వారు సమాధానం సరిగా చెప్పకపోవడం తో కాలనీ వాసులు ఆందోళన చేశారు .పోలీసులు బడాబాబులకు కొమ్ము కాస్తున్నారని నినాదాలు చేశారు .సి .ఐ. బాలసుర్యరావు రేపు వాళ్ళని పిలిచి మాటలాడదామని హామీ ఇచ్చాక ఆందోళన ఆపారు .ఇందులో మహిళల అధికంగా పాలుగున్నారు

## కవి సమయం

### 'ఆనందం'

ఎవరైనా ఇష్టపడి కొనసాగించే వ్యాపకం
సామూహిక సంతోష మార్గమే ఆనందం
వ్యక్తి సంతోషమే సమాజ సౌఖ్యానికి ప్రేరణ
జీవితంలో ఆనందం ఒక దివ్యౌషధం
అందరి పెదవులపై ఆనంద పుష్పాలు
మనసులలో ఆహ్లాదం, శాంతి సౌఖ్యాలు
ఆనంద సిరుల నాట్యం అనుభవం
అందరి మేలు కోరని, సార్వజనీనం కాని
ఆనందం వ్యర్థం, అనర్థం
ఆశాభావ పూరితమైన మహత్వ పూర్వమైన
ఇంద్రియానుభవం చక్కని ఆనందానుభవం
శాంతికి, ప్రగతికి కారణ హేతువైన
ఆనందం అందరీ హర్షించే వరం

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : కార్తీక, తిథి : ద్వాదశి మ.1.50; హస్త మ.3.12; రా.వ.11.27ల 1.06

బుధవారం 15-11-2017

**మేషం** : వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేస్తారు. ఖర్చులకు సరిపడు ఆదాయం సమకూర్చుకుంటారు. మీ శ్రమకుతగిన ప్రతిఫలం కాన వస్తుంది. ఉద్యోగస్తులకు అధికారులతో అవగాహన లోపం, తోటివారి సహకారం లభిస్తుంది.

**వృషభం** : నిరుద్యోగులు, వృత్తులు, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం. మీ శ్రీమతి వైఖరి ఆగ్రహం కలిగిస్తుంది. మీ సోదరుల తీరు మీకెంతో మనస్తాపం కలిగిస్తుంది. ఆత్మీయులకు, చిన్నారులకు విలువైన కానుకలందిస్తారు.

**మిధునం** : చిట్స్, ఫైనాన్స్, రియల్ ఎస్టేట్ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొంతమంది మీ వ్యాఖ్యలను అపార్థం చేసుకుంటారు. ఎంతో శ్రమించిన మీదట గాని అనుకున్న పనులు పూర్తి కావు. స్త్రీలు అభిప్రాయాలకు ఆమోదం లభించదు.

**కర్కాటకం** : విద్యార్థులు ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బంది లెదుర్కో వలసి వస్తుంది. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అన్ని విధాలా యోగదాయకమైన కాలం. రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. పండ్లు, పూల, కొబ్బరి వ్యాపారులకు అనుకూలమైన కాలం.

**సింహం** : ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదిం పులు జరుపుతారు. ఉద్యోగంలో శ్రమకు నైపుణ్యతకు మంచి గుర్తింపు లభిస్తుంది. కుటుంబీకుల మధ్య ఆసక్తిరకమైన విషయాలు చర్చకు వస్తాయి. అనుకున్న పనులు కాస్త ఆలస్యమైనా కంగారు పడకండి.

**కన్య** : పాత మిత్రుల కలయిక సంతృప్తినిస్తుంది. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. మీ జీవిత భాగస్వామి సలహా పాటిస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. దైవ కార్యక్రమాలలో పాల్గొంటారు. మీ సంతానం విద్య, వివాహ విషయాల పట్ల శ్రద్ధ కనబరుస్తారు.

**తుల** : మీ కావలసిన వస్తువులు లేక పత్రాలు కనిపించకుండా పోయే ఆస్కారం ఉంది. స్త్రీలకు ఆరో గ్యంలో చికాకులు తప్పవు మెళకువ వహించండి. మీ వ్యక్తిగత భావాలకు మంచి స్ఫురణ లభిస్తుంది. ఫాన్సీ, కిళ్ళీ, కిరాణా రంగాలలో వారికి అనుకూలం. ఐరన్, సిమెంటు, కలప, ఇనుము, ఇసుక, ఇటుక వ్యాపారస్తులకు లాభదాయకం.

**వృశ్చికం** : ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. ప్రముఖుల సహకారంతో ఒక వ్యవహారం సానుకూలమవుతుంది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిలు వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. కష్ట సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. ముఖ్యుల కోసం షాపింగ్ చేస్తారు. వృత్తులు వారికి సామాన్యం.

**ధనుస్సు** : మీరంటే అందరికీ గౌరవం ఏర్పడుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వృత్తి విద్యా కోర్సులో రాణిస్తారు. మిమ్మల్ని తక్కువ అంచనావేసే వారు మీ సహాయం అర్థిస్తారు. బంగారం, వెండి, లోహ రంగాలలో వారికి మందకొడిగా వుండగలదు.

**మకరం** : దేవాలయ, విద్యాసంస్థలకు దాన ధర్మాలు చేయుట వలన మీ కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. ప్రముఖులకు కాను కలు, శుభాకాంక్షలందించి వారిని ప్రసన్నం చేసుకుంటారు. ఆదాయం సంతృప్తి కరంగా ఉంటుంది. విద్యార్థులకు నిరుత్సాహం కానవస్తుంది. వాహనం నడుపు నపుడు మెలకువ, ఏకాగ్రత చాలా అవసరం.

**కుంభం** :భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. స్త్రీలతో సంభాషించేటపుడు ఓర్పు, సంయమనం పాటించండి. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం. ఏదైనా స్థిరాస్తి అమ్మకం చేయాలనే మీ ఆలోచన మరి కొంత కాలం వాయిదా వేయడం మంచిది.

**మీనం** : ఆర్థిక పరిస్థితి ప్రోత్సహకరంగా ఉంటుంది. షేర్ వ్యాపార స్తులకు ప్రోత్సాహం కానవచ్చును. వ్యవసాయ, ఎగుమతి, దిగు మతులు లాభిస్తాయి. ఒక కార్యం నిమిత్తం దూర ప్రయాణం చేయవలసి వస్తుంది. పాత రుణాలు తీరుస్తారు.



## లక్ష్మీదేవిని పూజిస్తే.. శుక్రగ్రహ దోషాలు తొలగిపోతాయట!

### సంకీర్తన

జీవితంలో కొన్ని సమస్యలకు పరిష్కారాలు వేరే కావచ్చు. అయితే మరికొన్ని సమస్యలకు అవసరాలకు డబ్బే ప్రధానం. ధనానికి ఇబ్బందులు, ఆర్థిక సమస్యలు, దారిద్ర్యంతో కష్టాలు అనుభవిస్తుంటే.. ఇక ఆలో చించ కుండా శుక్రవారం మహాలక్ష్మీదేవిని పూజిం చాల్సిందే.

ఆ తల్లి కటాక్షం కావాలంటే అంకితభావంతో కూడిన పూజాభిషేకాలు జరపవలసి వుంటుంది. శుక్రవారం రోజున భక్తిశ్రద్ధలతో సేవించవలసి వుంటుంది.

అందువలన అమ్మవారు ప్రీతి చెందుతుందనీ, ఫలితంగా దారిద్ర్యం తొలగి పోయి సంపదలు ప్రసాదించబడతాయని పురోహితులు అంటు న్నారు. అంతేకాదు అమ్మవారిని అర్చించడం వలన శుక్ర గ్రహ సంబంధమైన దోషాలు కూడా తొలగిపోతాయని ఆధ్యాత్మిక గ్రంధాలు చెబు తున్నాయి.

అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తికాకపోవడం, అవమానాలు ఎదురుకావడం, అనారోగ్యం వంటివి శు క్రగ్రహ దోషంతో ఏర్పడుతాయి. అందుచేత శుక్రగ్రహ దోషాలను తొలగించుకోవాలంటే..

లక్ష్మీపూజ తప్పనిసరి అని పండితులు అంటున్నారు. అందుచేత శుక్రవారం రోజున ఉపవాస దీక్షను చేపట్టి, అమ్మవారి ఆలయంలో...

ప్రదక్షిణలు చేయడం వలన ... పూజాభిషేకాలు జరపించడం వలన ఆశించిన ఫలితం లభిస్తుందని వారు సూచిస్తున్నారు.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## రాజాం కొత్త కమిషనర్‌గా వెంకటరమణ బాధ్యతలు స్వీకరణ

**అభినందించిన నగర పంచాయితీ అధికారులు, సిబ్బంది**

రాజాం : రాజాం నగర పంచాయితీ కమిషనర్‌గా సూరు వెంకటరమణ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌ఛార్జి కమిషనర్ బొడ్డేపల్లి రాము నుంచి బాధ్యతలు స్వీకరించారు. తూర్పు గోదావరి జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నగర పంచాయితీ అధికారులు, సిబ్బంది కొత్త కమిషనర్‌కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... నగర పంచాయితీలో ప్రధాన సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అందరం కలిసి రాజాం నగర పంచాయితీ అభివృద్ధికి సమన్వయంతో పనిచేద్దామని కోరారు. మంగళవారం సాయంత్రం పలు వార్డులు పర్యటించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై తక్షణమే స్పందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

## కుళాయి ట్యాంకులను శుభ్రం చేయించాలి

కాజులూరు: మండలంలోని ఉన్న రక్షిత మంచినీటి కుళాయి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు. గొల్లపాలెం భారీ రక్షిత మంచినీలి పథకం నుంచి కరప, కాజులూరు మండలాల్లో 24 గ్రామాలకు తాగునీటి సరఫరా జరుగుతుంది. గొల్లపాలెంలోని ప్రధాన ట్యాంకుకు అనుసంధానంగా ప్రతి గ్రామంలోను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వాటర్ ట్యాంకులు నిర్మించారు. గొల్లపాలెం మెయిన్ ట్యాంకు నిర్వహణ బాధ్యత ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులదే కాగా గ్రామాల్లో సబ్ ట్యాంకుల నిర్వహణ పంచాయితీ సిబ్బంది చేపట్టాల్సి వుంది. ప్రతీ 15 రోజులకు ఒకసారి ఈ వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాల్సి వుండగా పంచాయితీ సిబ్బంది పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై అధికారులు స్పందించి, వాటర్ ట్యాంకులను శుభ్రం చేసేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అనాథ బాలలకు రమ్య హృదయాలయ వితరణ

**బాలల దినోత్సవం సందర్భంగా దుప్పట్లు, స్వీట్లు పంపిణీ**



విశాఖపట్నం : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని రమ్య హృదయాలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎం వి పి గిరిజన భవన్ సమీపంలో గల జనరేషన్ యువ చిల్డ్రన్ హోమ్ లో విద్యార్థులకు దుప్పట్లు, మిఠాయిలు, చాకోలెట్స్, బిస్కట్స్ పంపిణీ చేసారు. రమ్య హృదయాల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ప్రముఖ సినీ నటి రమ్యశ్రీ ఆర్థిక సహకారం తో చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన అరకు ఎంపీ కొత్తపల్లి గీత హాజరయ్యారు. నటి రమ్యశ్రీ చిన్నారులతో కాసేపు ముచ్చటగా గడిపి దుప్పట్లు, బిస్కట్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నటి రమ్యశ్రీ మాట్లాడుతూ మదర్ థెరిసా ను ఆదర్శంగా తీసుకొని నటిగా తన ఆర్జనలో కొంత భాగాన్ని ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలకు తోడ్పాటు నందిస్తున్నట్టు చెప్పారు. సమాజం లో వృద్ధులు, అనాథలైన బాలలను అందరూ ఆదరించాలని చేతనైన సహాయం అందించి వారి సంక్షేమానికి పాటుపడాలని పిలుపు నిచ్చారు. ప్రతి నెల తానూ ఏదోఒక రకంగా సమాజంలో పేదలకు తనవంతు సహకారం అందిస్తున్నామని రమ్యశ్రీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జనరేషన్ యువ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



భీమునిపట్నం: భీమిలిలో వున్న గ్రంథాలయం లో 50 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను భీమిలి ఇన్ ఛార్జ్ సి .హెచ్ .విజయబాబు ,ఎం.పి .పి .యరబాల.క్రిష్ణవేణి,జ్యోతి వెలిగించి ప్రారంభించారు.అనంతరం పిల్లలకు వివధ పోటీలు నిర్వ హించారు. భీమిలి గ్రంథాలయదికారిణి ఎన్ రాధిక మాటలాడుతూ ఈ రోజు నుంచి 20 వ తారికు వరకు జరిగే కార్యక్రమాలు వివరించారు చెప్పారు .15 న పుస్తకాలు ప్రదర్శన,16 న వ్యాసరచన పోటీలు ,17 న సెమినార్ , 18 న డిబేట్,19 న ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ ,20 న పోటీలలో గెలుపొందిన వారికీ బహుమతులు అందజేయడం జరుగుతుంది ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిద పాఠ శాలలకు చెందిన విద్యార్థులు జాతీయ నాయుకుల వేషాలలో పలుగొ న్నారు. భీమిలి టౌన్ టి.డి.పి. అధ్యక్షులు గంటా నూకరాజు, గాడు.అప్పల నాయుడు , యరబాల.అనిల్ ప్రసాద్ , ఎ .అప్పల నాయుడు,కనకల .అప్పలనాయుడు, ఆదర్శ్ హింది ప్రేమీ మండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్.కె.కృష్ణారావు డక్కన్.శ్రీను ,అప్పికొండ నూకరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దాపురంలో గ్రంథాలయ స్వర్ణోత్సవ వారోత్సవాలు

పెద్దాపురం: పెద్దాపురం పట్టణంలో గల ప్రథమశ్రేణి శాఖ 50వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా ప్రారంభించినట్లు బ్రాంచి లైబ్రేరియన్ యస్.సాయి సత్యనారాయణ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొనిన మున్సిపల్ వైస్ ఛైర్మన్ కారుపూరి రాజు మాట్లాడుతూ గ్రంథాలయాల వలన విభాగం, క్రమశిక్షణ, సమాజంలో సమున్నత స్థానం, విద్య, ఉద్యోగ అవకాశాలు కలగడానికి అవకాశం ఉందని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో 14వవార్డు కౌన్సిలర్ ఎ.ఎల్.వి.నాగమణి, పలువురు ఉపాధ్యాయులు, రచయితలు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల పిల్లలు దేశభక్తి గీతాలను ఆలపించారు. ఈ వారోత్సవాలు ఈనెల 20వతేదీ వరకు కొనసాగుతాయని లైబ్రేరియన్ సత్యనారాయణ తెలిపారు.

## చిల్డ్రన్స్ డే సందర్భంగా పిల్లలకు క్విజ్ పోటీలు



పరవాడ: నవంబర్ పద్నాలుగుతేదీన చిల్డ్ న్స్ డే సందర్భంగా పరవాడ భాయ్స్ హైస్కూల్ (భాలురు)పదోవతరగతి చదువు చున్నఇంగ్లీషుమీడియంమరియుతెలుగుమీడయంపిల్లలుకుపరీక్షీలునిర్వహించారు.ఈపరీక్షీల్లోబెస్టుగామార్కులుసంపాదించినముగ్గురుపిల్లలుకుడిక్షనరీలునుస్కూల్ కమిటీచైర్మన్ పైలహరేష్ చేతులుమీదగాగెలిపొందినవిజేతలుకుఅందజేసారు.అనంతరముచిన్నస్కూల్ లోచదువుచున్నపిల్లలుకుకాఫీరైటింగ్ పుస్తకాలు, పెన్సిల్లు అందజేసారు. ఈ కార్యక్రమంలో పోతలఅప్పలనాయుడు, దాట్ల గణేష్‌రాజు, పి.నారాయణమూర్తి, చలపతిరావు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికై సిఎంను కలిసిన ముదిరాజ సంఘాలు

చోడవరం: అపరిష్కృతమైన ముదిరాజ సమస్యలపై ఆలిండియా ముదిరజ, ఏ.పి. సమాఖ్య ఆధ్వర్యంలో సి.ఎం. చంద్రబాబును కలిసినట్లు రాష్ట్ర యువత అధ్యక్షుడు గుడాల సత్యనారాయణ ముదిరాజు మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేసారు. తమకు ప్రత్యేక ఫైనాన్సు కార్పోరేషను ఏర్పాటు చేయాలని, బి.సి-డి గ్రూపులో ఉన్న ముదిరాజులను బి.సి-ఏ గ్రూపులోనికి మార్చినపుడు ఏర్పడిన సాంకేతిక లోపాలను సరిదిద్దాల్సిందిగా కోరామన్నారు. అలాగే రాష్ట్రస్థాయి నామినేటెడు పదవుల్లో తమకు స్థానం కల్పించాలన్నారు. సి.ఎం.ను కలిసిన వారిలో ముదిరాజ సంఘ రాష్ట్ర జె.ఏ.సి. కన్వీనరు పి.వి.ఎలు.ఎను.రాజు, జాతీయ కమిటీ సభ్యులు పి.బలరాం, ముడుసు గోవింద, పి.సారంగపాణి తదితరులున్నారు.

### తూర్పు కాపు ధృవపత్రాలకై తహశీల్దారు కార్యాలయాన్ని ముట్టడించిన విద్యార్ధి సంఘాలు

చోడవరం: తూర్పు కాపు (బి.సి.-డి) ధృవపత్రాల మంజూరు, నిభంధనల పరిష్కారానికై ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్ధి సంస్థ (పి.డి.ఎస్వో) ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ జూనియరు కాలేజి విద్యార్డులు మండల తహశీల్దారు కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా విద్యార్ధి సంఘ జిల్లా అద్యక్షుడు ఎను.భాస్కరు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా 2016-17 విద్యా సంవత్సరంలో బి.సి.ఉపకార వేతనాలు పొందడంలో తూర్పు కాపు (బి.సి.డి) విద్యార్డులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బి.సి.-డి. ధృవపత్రాలకై 2012లో అప్పటి ఇంటర్మీడియటు బోర్డు కమీషనరు జె.ఎస్వీ ప్రసాదు జి.ఓ.నెం. ఏపి ఏడి 1/1947/2011 ఉత్తర్వులు విడుదల చేసారన్నారు. అయినప్పటికి అధికారులు తూర్పు కాపు ధృవపత్రాల మంజూరులో జాప్యం వహిస్తుండటంతో ఏటా బి.సి. విద్యార్డులు ఉపకార వేతనాలు, ప్రభుత్వ సంక్షేమ సౌకర్యాలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. దీనికై ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకొని తూర్పుకాపు విద్యార్డులకు న్యాయం చేయాల్సిందిగా వారు డిమాండు చేసారు. అనతంరం తహశీల్దారు టి.రవికు వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకుడు అర్జును, శంకరు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైన్సు ఫెయిరు పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్ధినులు

చోడవరం: జిల్లా స్థాయి సైన్సు ఫెయిరు పోటీల్లో స్థానిక జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాల విద్యార్ధినులు తమ ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయికు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు క్రిష్ణకుమారి మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేసారు. రాష్ట్ర స్థాయికు ఎంపికైన వారిలో 9వ తరగతికి చెందిన డి.ఎను.ఎసు.మౌనిక, టి.యోగేశ్వరి, కనిశెట్టి నిహారిక, అత్తిలి మౌనిక ఉన్నారన్నారు. ఈ విద్యార్డులకు గైడు టీచర్లుగా నఫీషియా తదితరులు వ్యవహరించారని తెలిపారు. ఎంపికైన విద్యార్ధినులకు సైన్సు ఉపాద్యాయినిలు, విద్యార్ధినులు అభినందించారు.

### ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు..

చోడవరం : రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన స్వయంభూ కార్యసిద్ధి వినాయకుడి సన్నిధిలో భక్తులచే మంగళవారం సామూహిక సత్యనారాయణ వ్రతములు జరిపినట్లు ఆలయ ఈ.ఓ. ఎస్వీ.వి.వి. సత్యనారాయనమూర్తి తెలియజేసారు. కార్తీక బహుళ ఏకాదశి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 40 మంది దంపతులు పాల్గొన్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొడమంచిలి గణేషు, వెంకటరావు, మహేషే, ధవళ ప్రసాదు, సకలా సూరిబాబు తదితరులు పాల్గొన్నారన్నారు.


## గెలుపు ఓటములు ప్రభుత్వ పాఠశాలల్లోనే సాధ్యం

పెదపూడి: జీవితంలో గెలుపు ఓటములను సమర్థవంతంగా ఎదుర్కునే శక్తి సామర్థ్యాలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల కే సాధ్యమవుతుందని జిల్లా ఎస్పీ విశాల్ గున్నీ స్పష్టంచేశారు నవంబరు 14 బాలల దినోత్సవం సందర్భంగా కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామము యాళ్ల వారి వీధిలో సర్వేపల్లి రాధాకృష్ణ నగరపాలక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పోటీతత్వం అలవర్చుకోవాలన్నారు చిన్ననాటి నుంచి మనం సాధించాల్సిన అంశాలను పరిగణనలోకి తీసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి పెద్దల ను గౌరవించడం అందర్నీ కలుపుకునే మనస్తత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు సమాజంలో జరుగుతున్న మంచి చెడుల నుండి గుణపాఠం లను నేర్చుకోవాలన్నారు జీవితంలో మాతృదేవో భవ పితృదేవో భవ ఆచార్య దేవో భవ అనే ఈ మూడు మాటలను గుర్తు పెట్టుకోవల్లన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ సిటీ ఉపాధ్యక్షులు శేషగిరిరావు ఇంద్రపాలెం ఎస్ఐ డి రామారావు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

పెదపూడి: మండలంలో వివిధ పాఠశాల లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు మండలంలో గల వివిధ గ్రామాల విద్యార్థులు మహాత్మా గాంధీ జవహర్ లాల్ నెహ్రూ సుభాష్ చంద్రబోస్ అల్లూరి సీతారామరాజు తదితర దేశ నాయకుల వేషధారణలో ప్రదర్శన నిర్వహించారు కరకుదురు విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు పుశీడ్రు సత్యనారాయణ(జంఅ) మాట్లాడుతూ పిల్లలు భావి భారత పౌరులుగా ఎదగాలని అందుకు పాఠశాలలే కేంద్రాలుగా మారాలని ఆయన అన్నారు ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక, వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సింహాద్రినాథుని దర్శించుకున్న యుపి హైకోర్టు న్యాయమూర్తి




సింహాచలం : సింహగిరిపై కొలువుతీరి ఉన్న వరహా లక్ష్మీనృసింహ స్వామివారిని ఉత్తరప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి కండియల్ వాల్ దంపతులు తదితరులు దర్శించుకున్నారు . ఆలయ మర్యాదల ప్రకారం సహాయ కార్యనిర్వాహణాధికారి ఆర్వివిఎస్స్ ప్రసాద్ పూలమాల ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత వారు కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు . వేదనాదాల నడుమ బేడా ప్రదక్షణ చేసారు. స్వామివారికి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. సహాయ కార్యనిర్వాహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఉక్కులో ఘనంగా బాలల దినోత్సవం



గాజువాక: ఉక్కునగరంలో ఆర్.ఐ.ఎన్.ఎల్-విప్స్( వుమెన్ ఇన్ పబ్లిక్ సెక్టార్) ఆధ్వర్యంలో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా భారత మాజీ తొలి ప్రధాని స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఉక్కు డైరెక్టర్(పర్సనల్) కె.సి.దాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, పిల్లలకు పెద్దల పట్ల అంకితభావం, క్రమశిక్షణ, భక్తి ఉన్నప్పుడే ఉత్తములుగా తయారవుతారని అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాన్ని అధిగమించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉక్కు జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్) ఆర్.వి.రావు, లక్ష్య ఫౌండేషన్ అధ్యక్షులు అనురాధ ప్రభుదేశాయ్, వి.ఎం.ఎస్ అధ్యక్షులు బిందు మహాపాత్రో, ఉక్కు మహిళా ఉద్యోగినులు, టీచర్లు, విప్స్ ప్రతినిధులు, ఉక్కునగరం పాఠశాలలకు చెందిన విద్యార్థులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా ప్రారంభం అయిన 50వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు




సింహాచలం : గ్రేటర్ విశాఖ 72వ వార్డ్ లో గ్రంథాలయంలో 50వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమాలు 14 నుండి 19వరకు జరుగనున్నాయి. కార్యక్రమంలో ముందుగా కార్యనిర్వాహణా ధికారి కోడూరి అచ్చుత రామచంద్రమోహన్ నెహ్రు చిత్రపఠానికి పూలమాల వేశారు. అనంతరం విశాఖ అర్బన్ జిల్లా తెదేపా అధ్యక్షులు పాశర్ల ప్రసాద్ నెహ్రు చిత్రపఠం వద్ద జ్యోతిప్రజ్వలన చేసారు. ఈ సంధర్బంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో గ్రంథాలయ ఉద్యమం సాగిందని , ఎందరో మహానుభావులు గ్రంథాలయ వ్యస్థకు పునాదులుగా నిలిచారన్నారు. 50 ఏళ్లుగా ఈ వారోత్సవాలు నిర్వహించటం ఆభినందనీయం అన్నారు. అనంతరం పాశర్ల మాట్లాడుతూ దేశ ఔన్నత్యానికి పాటుపడిన త్యాగమూర్తుల చరిత్రకు గ్రంథాలలో నిక్షిప్తంగా ఉన్నాయన్నారు. గ్రంథాలయంను సద్వినియోగ పరచుకునే భాద్యత విద్యార్థులు, యువతదే అన్నారు. అనంతరం వివిధ పాఠశాలల చిన్నారులు దేశనాయకుల వేషధారణ చేసి అందరిని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో వార్డ్ తెదేపా అధ్యక్షులు పివి, లైబ్రేరియన్ తెదాపా అభిమానులు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాపై అవగాహన పెంచుకోండి

**టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు సన్యాసిపాత్రుడు**



నర్సీపట్నం : రుణమాఫీపై విస్తృత ప్రచారం చేయాలని టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు సిహెచ్.సన్యాసిపాత్రుడు తీర్మానాన్ని ప్రవేశ పెట్టగా సభ్యులందరూ ఆమోదం తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో టీడీపీ మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా రుణమాఫీలో అధిక లాభం, వైయస్సార్ కాంగ్రెస్ నాయకులకే చెందిందన్నారు. ఫ్లెక్సీలు పెట్టి విస్తృత ప్రచారం చేయాలని కోరారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు జిల్లా పార్టీ నాయకులు ఎంపిపి సుకల రమణమ్మ ప్రసంగించారు. సోషల్ మీడియాపై తెలుగు యువత ఉపాధ్యక్షులు ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అవగాహన కల్పించారు. టీడీపీ ఆధ్వర్యంలో ఫేస్‌బుక్, వాట్సాప్ గ్రూపులు అధికారికంగా అందుబాటులో ఉంచిందన్నారు. ఓవర్ కాన్ఫిడెన్స్‌తో కాకుండా వాస్తవానికి దగ్గరగా ఉండాలని అది టెక్నాలజీ దగ్గరగా ఉండాలని అది టెక్నాలజీ ద్వారా సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్, రూరల్‌టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇళ్లు, అపార్ట్‌మెంట్, ఇళ్ల స్థలములు కొనాలన్నా, అమ్మాలన్నా, తనఖా, అన్ని రకముల లోన్ సదుపాయములు బ్యాంక్ ద్వారా సమకూర్చుటకు సంప్రదించగలరు.
79815 79817

### పాసుపుస్తకములు పడిపోయినవి

నాకు ఆత్రేయపురం మండలం, ర్యాలి గ్రామంలో సర్వే నెం.395-2సి, 405-2ఎ, 406-2ఎ, 407-1బి/1 ర్లులో య 0-44 1/2 ట్లు వ్యవసాయం భూమి కలదు. సదరు భూమికి మంజూరు కాబడిన 827878 (ఖాతా నెం.1650) నెంబరు గల పట్టాదారు పాసుపుస్తకం, టైటిల్ డీడ్‌లు లక్ష్మీపోలవరంలో జిరాక్సు తీయించి ఇంటికి వెళ్ళుచున్న సమయంలో ఎక్కడో పడిపోయినవి. దొరికినవారు దయచేసి ఈ క్రింది అడ్రసుకు తెలియపరచగలరు.

దొమ్మేటి విజయలక్ష్మి, భర్త: శ్రీనివాసు, లక్ష్మీపోలవరం, రావులపాలెం మండలం. సెల్ నెం. 8074506399.

## బాలల దినోత్సవ సంబరాలు



విశాఖపట్నం: బాలల దినోత్సవ సందర్భంగా శ్రీ సత్యసాయి విద్యాపీఠ్ పాఠశాల, మురళీనగర్ ఆధ్వర్యంలో అన్ని తరగతుల విద్యారి&ధనీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఉపాధ్యాయుల సహకారంతో వారి మేథా పటిమతో విజ్ఞానశాస్త్ర నమూనాలు, లలిత కళల నమూనాలు తయారు చేసి ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను వీక్షించడానికి తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా ముందుకు వచ్చారు. ఈ విధంగా వారు ప్రదర్శించిన నమూనాలతో పాఠశాల ఆవరణమంతా వేడుకలా విలసిల్లింది.

**IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM.**
**S.O.P.No.95/2017**

**Between:**
**Sri.Ganapathiraju Venkateswara Varma ...Petitioner**
**And:**
**Nil ...Respondent**

**NOTICE**

పైన పేర్కొన్న నెంబరు ఒరిజినల్ పిటీషన్ నందు పైన తెలిపిన పిటీషనరు (లేటు) గణపతిరాజు రామాంజనేయరాజు మరణించినందున అతని వారసుడుగా ధృవీకరించుటకు పైన తెలిపిన పిటిషను కోర్టులో వేసియున్నారు. ఆ పిటీషను **తే 06-12-2017ది**నాటికి వాయిదా అయియున్నది. కావున పైన తెలిపిన తేదీ నాటికి ఎవరికైనా ఆక్షేపణలు గాని, అభ్యంతరములు గాని యున్న యెడల పై తెలిపిన కోర్టులో పై తేదీనాడు ఉదయం **10-30 ని.లకు** మీరుగాని, వకీలు గారి ద్వారా గాని తెలియజేయుటకు శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. లేనియెడల పై పిటిషనును Exparte గా ధృవీకరించగలరు.

**ఆదుర్తి సూర్యనారాయణమూర్తి**
**ఆదుర్తి వాసుదేవ్**
**అడ్వకేట్స్,**
**విజయనగరం,**
**సెల్ నెం.9440193734**

విజయనగరం
తేది: 11-11-2017

# ఘనంగా బాలల దినోత్సవం



యానాం : భారత తొలిప్రధాన మంత్రి పండిత జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం స్థానిక ఫెర్రిరోడ్డులో జవహర్‌లాల్ నెహ్రూ కాంస్య విగ్రహానికి ప్రముఖులు పూల మాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఎ సిరాజ్జీన్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం. సుబ్బారావు, చిక్కాల నరసింహమూర్తి, మంగా సత్యనారాయణ, మున్సిపల్ కమీషనర్ జి గౌరీసరోజిని విద్యాశాఖ అధికారి కాలేసాయినాద్, సమాచార అధికారి కె. సత్యనారాయణ, లంకె వెంకటరావు, పైడికొండల వెంకటేశ్వరరావు, నారద, సిఐ కైదీయాజం, పలువురు బాలరు తదితరులు పాల్గొన్నారు.

**చిల్డ్రన్ ఆడిటోరియంలో బాలల దినోత్సవం**

ప్రపంచ బాలల బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక చిల్డ్రన్ ఆడిటోరియంలో సోషల్ వెల్‌ఫేర్ విద్యాశాఖ, సైడ్‌లైన్ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం సాయంత్రం స్థానిక చిల్డ్రన్ ఆడిటోరియంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు మాట్లాడుతూ బాలల అభివృద్ధికి పుదుచ్చేరి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులు బాలలు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలన్నారు. ఏ సమస్య ఉన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రణాళికా బద్ధంగా లక్ష్యాలను ఎంచుకొని బాలలను ముందుకు నడిపించాలన్నారు. దేశ భవిష్యత్ వీరిపైన ఆధారపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్‌వెల్‌ఫేర్ అధికారి చింతా రామజోగి, విద్యాశాఖ అధికారి కాలేసాయినాద్, దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు నున్నా వెంకట రామకృష్ణారావు, అంగన్‌వాడి టీచర్లు, ఉద్యోగు లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇగ్నో 32వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం : ఇగ్నో 32వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం, కగర అంతర - కళాశాలల వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తుంది. ఈ రెండు కార్యక్రమాలను విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రంలో ఈ నెల 19వ తేదీన ఉషోదయ జంక్షన్‌లోని గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో నిర్వహించనున్నారు.

వ్యాసరచన, వక్తృత్వ పోటీలను తెలుగు, ఆంగ్ల మాద్యమములో నిర్వహించనున్నారు. వ్యాసరచన అంశము : "ఉన్నత విద్యలో టెక్నాలజీ పాత్ర తీరుతెన్నులు", వక్తృత్వ పోటీ అంశం "యువతపై సామాజిక మాద్యమాల ప్రభావం" పోటీలకు కళాశాలకు ఇద్దరు చొప్పున పాల్గొనవచ్చు. ఇగ్నోలో డిగ్రీ చదువుతున్న మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా పాల్గొనవచ్చు. పోటీలో పాల్గొన దలచినవారు 17వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటలోపు నమోదు చేయగలరు. పోటీలో పాల్గొనే వారందరికీ సర్టిఫికెట్స్ అందించనున్నారు. మరిన్ని వివరాలకు 8499084428, 8500609181లలో సంప్రదించగలరని సంస్థ ప్రాంతీయ సంచాలకులు డా. సూరంరాజారావు తెలిపారు.

# జర్నలిస్టుల మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం

## ఇంటర్ మీడియా ట్రోఫీ అవిష్కరణలో మావూరి వెంకటరమణ



విశాఖపట్నం : జర్నలిస్టుల మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని సిఎంఆర్ గ్రూప్ అధినేత మావూరి వెంకటరమణ పేర్కొన్నారు. డిసెంబర్ తొలి వారంలో జరిగే సిఎంఆర్ - విజెఎఫ్ అంతర్ మీడియా క్రీడల పోటీల ట్రోఫీని మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం పనివత్తిడితో బిజీగా ఉండే మీడియా సోదరుల ఆట విడుపు కోసం క్రీడా, సాంస్కృతిక అంశాలలో పాల్గొనడం అభినందనీయమన్నారు. విజెఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు విజెఎఫ్ వివిధ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఇంటర్ మీడియా స్పోర్టుమీట్ నిర్వహక కమిటీ చైర్మన్ సాడిశెట్టి దుర్గారావు మాట్లాడుతూ అంతర్ మీడియా క్రికెట్ పోటీలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. జర్నలిస్టులు అందరూ ఈ పోటీలలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజ్ పట్నాయక్, టి. నానాజీ, సహాయకార్యదర్శి దాడి రవికుమార్, కార్యవర్గ సభ్యులు పి. వరలక్ష్మి, ఎండి. గయాజుద్దీన్, ఎంఎస్ఆర్ ప్రసాద్, సి. దివాకర్‌రావు, ఎస్. డేవిడ్‌రాజు, డి. గిరిబాబు, కె.ఆర్. శేకరమంత్రి పాల్గొన్నారు.

# సుగర్ వ్యాధిగ్రస్తులకు అవగాహన సదస్సు

యానాం : సుగర్ వ్యాధి నివారణకు తీసుకొవలసిని అంశాలపైనా వ్యాధిగ్రస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం ఆయుర్వేద ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు ప్రభుత్వ ఆసుపత్రి డిడి మద్యం శెట్టి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి సుగర్ వ్యాధి నివారణకు తీసుకోవలసిన అంశాలపైన వివరించారు. ఈ వ్యాధి నివారణకు ఆయుర్వేద, హెూమియోలో ఉన్న మందుల వివరాలను వివరించారు. ప్రభుత్వ వైద్యాధికారులను సంప్రదించి మందులను తప్పనిసరిగా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు తదితరుల పాల్గొన్నారు.

# వసతిగృహం పరిశీలన

తాళ్లరేవు : సొంతపేట కూడలిలో నిర్మించిన బిసి వసతి గృహ భవనాన్ని పిహెచ్‌సికి తాత్కాలికంగా కేటాయించే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని మాజీ ఎమ్మెల్యే దొమ్మేటి వెంకటేశ్వర్లు అన్నారు. భవనాన్ని దొమ్మేటితో పాటు వైకాపా మండల నాయకులు పరిశీలించారు. బిసి విద్యార్థుల అభివృద్ధికోసం నిర్మించిన వసతి గృహ భవనాన్ని ఆసుపత్రికి ఇస్తే ఎందుకూ పనికిరాదన్నారు. దీనిపై తాహశీల్దార్ లోధా జోసఫ్‌కు వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో రేవు మల్లేశ్వంరి, వైకాపా యువత మండల కార్యదర్శి పితాన సత్తిబాబు, బర్రె లక్ష్మీనరసింహరాజు, అత్తిలి బాబూరావు, ఎం. లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# కాట్రేనుకోన నుంచి అన్నవరం పాదయాత్ర

తాళ్లరేవు : అన్నవరం సత్యనారాయణ స్వామి దర్శనానికి భక్తులు పాదయాత్రగా బయలుదేరారు. కాట్రేనుకోన మండలంలో పల్లం గ్రామం నుండి అచల పరిపూర్ణ గురుకుల తిరుపతయ్య బృందం పాదయాత్రగా బయలుదేరారు. తాళ్లరేవు మండలంలోని కోరంగి ప్రాంతంలోని యాభైమంది బృందం భజనగీతాలు పాడుకుంటూ కాకినాడ ప్రధాన రోడ్డు మార్గంగా బయలుదేరారు. మంగళవారం రాత్రి పదిగంటలకు అన్నవారం చేరుకుంటామని యాత్ర నిర్వాకులు తెలిపారు.

# వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆద్వర్యంలో స్కూల్ పిల్లలకు బహుమతులు

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక జెడ్ పి హెచ్ స్కూల్ నందు నవంబర్ 14 మంగళవారం జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు కావున బాలల దినోత్సవాన్ని పురష్కరించుకొని స్దానిక వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ ఆద్వర్యంలో స్కూల్ పిల్లలకు బహుమతి ప్రదానం చేసారు.

**సత్యదేవున్ని దర్శించిన యనమల కుటుంబ సభ్యులు**

ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని తుని మార్కెట్ యార్డ్ చైర్మెన్ యనమల.కృష్ణుడు మరియ యనమల.శివరామకృష్ణ సతీ సమేతముగా స్వామివారిని దర్శించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు స్వాగతం పలికారు. దర్శనానంతరము వేదపండితులు మహదాశీర్వాదము చేసి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

# ప్రపంచ డయాబెటిక్‌డే ర్యాలీ

పిఠాపురం : పిఠాపురం పట్టణంలో ప్రపంచ డయాబెటిక్ డే సంధర్భంగా స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక శ్రీ విష్ణు మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని మున్సిపల్ ఛైర్మన్ కరణం చిన్నారావు ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ కోటగుమ్మం సెంటర్ మీదుగా ఉప్పాడ సెంటర్ వరకూ సాగింది. ఈ ర్యాలీలో మున్సిపల్ కమీషనర్ ఎమ్.రామ్మోహనరావు, వైస్ ఛైర్మన్ పిల్లి చిన్న, పాఠశాల విద్యార్థులు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 18న కళాకారుల పిక్నిక్

## హాజరు కానున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం : విశాఖ కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18న కళాకారుల వనభోజనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం అధ్యక్షులు క్యాలు జనార్ధన్ మంగళవారం విడుదల చేస్తున్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గానం, నృత్యం, సంగీతం, సాహిత్యం, చిత్రలేఖనం, నాటకం తదితర రంగాలకు చెందిన కళాకారులతో ఈ నెల 18వ తేదీన ముడసర్లోవ పార్కులో జరిగే పిక్నిక్‌లో ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర మానవ వనరుల శాఖామాత్యులు గంటా శ్రీనివాసరావు, ప్రముఖ రచయిత్రి డా॥ జాలాది విజయ తదితరులు హాజరవుతారన్నారు. పిక్నిక్‌లో పాల్గొనదలచిన కళాకారులు కుటుంబ సమేతంగా హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 85558 90725, 78427 13885 సెల్ నెంబర్లకు సంప్రదించాలని జనార్ధన్ విజ్ఞప్తి చేశారు.

# బిందు సేద్యాన్ని రైతులు అలవాటు చేసుకోవాలి



పిఠాపురం : రానున్న రోజుల్లో నీటి పరిమాణం తగ్గుతున్న నేపధ్యంలో రైతులు యావన్మంది బిందుసేద్యం, తుంపర్ల సేద్యం అలవాటు చేసుకోవాలని పిఠాపురం వ్యవసాయశాఖ ఉప సంచాలకులు జి.వి.పద్మశ్రీ అన్నారు. మండలంలోని కోలంక గ్రామంలో ఆత్మ-పిఎంకెఎస్‌వై (ప్రధానమంత్రి క్రిషి సించాయి యోజన) సౌజన్యంతో రైతులకు సూక్ష్మనీటిపారుదల విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బిందు సేద్యం అమలు చేసే రైతులకు ఎపిఎమ్ఐపి పథకం నుంచి భూమిని బట్టి రాయితీ ఇస్తారు. పంట సంజీవని ద్వారా తవ్వించడం జరుగుతుందని తెలిపారు. రైతులు మొక్కకు సరిపడినంత నీటిని మాత్రమే అందించి సాగు చేసుకోవాలని ప్రధాన మంత్రి ఈ పథకం ద్వారా రైతులకు ప్రోత్సాహంగా రూ.4వేలు మరియు పొలంలో పంట సంజీవని తవ్వించుకోనుటకు రూ.4 వేలు అందజేయండం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామంలో పంటకోత ప్రయోగం నిర్వహించగా 13.5కేజీల దిగుబడి వచ్చింది. దీనిబట్టి ఎకరాకు 29.5 బస్తాలు దిగుబడి వచ్చినట్టు తేలింది. రైతులు తెలిపిన పెట్టుబడులు సుమారుగా రూ.14,560 లు నికర ఆదాయం, రూ.21,440లు వచ్చింది. ప్రకృతి వ్యవసాయ పద్దతులను రైతులు పాటించడం వలన సాగు ఖర్చులు తగ్గడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆత్మ ఛైర్మన్ ఎలుబండి రాజారావు, మండల వ్యవసాయాధికారి వై.గంగాధర కుమార్, ఆత్మ ఏటిఎమ్ కె. ఈశ్వర్రావు, వి.ప్రసాద్, ఎంపిఈఓస్ మరియు రైతులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కల్యాణం

## వేడుకగా ముగిసిన భాగవత సప్తాహం



విశాఖపట్నం :వన్‌టౌన్ రాజప్పనాయుడు వీధి శ్రీ గీతా ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ గీతాభవన్‌లో లోకకళ్యాణార్థం విశ్వశాంతిని ఆకాంక్షిస్తూ భాగవత సప్తాహం ముగింపు సందర్భంగా వైభవంగా శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణం నిర్వహించినాము. ఈ కళ్యాణోత్సవాన్ని రాజమహేంద్రవరకు చెందిన శ్రీ రామాంజనేయ భజన మండలి ప్రతినిధి భద్రమ్మ శ్రీ వైష్ణవ సాంప్రదాయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి కళ్యాణం నిర్వహించారు. శ్రీ గీతా ప్రచార సమితి సభ్యులు సప్తమి రోజులుగా భాగవతాన్ని సామూహికంగా పారాయణం చేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి కళ్యాణోత్సవం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర గానామృతాన్ని శ్రీ విష్ణు సహస్ర నామాలను, గోవిందనామ సంకీర్తన సామూహిక పారాయణలతో కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యము మంత్రపుష్పములు శ్రీవారికి సమర్పించారు. విచ్చేసిన భక్తులందరికి తీర్థప్రసాదములు, అన్న ప్రసాదము వితరణ చేయడమైనది.

ఈ కార్యక్రమంలో శ్రీ గీతా ప్రచార సమితి గౌరవ అధ్యక్షులు వై.కృష్ణమూర్తి, అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పి.జగన్మోహనరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, సంస్థ ప్రతినిధులు జి.వి.ఆర్. ప్రసాద్, ఎం.వనజ, పి. ఆదిలక్ష్మి, బి.సరళ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు గురువుల పట్ల వినయ విధేయతలు కలిగి వుండాలి

## - మేజిస్ట్రేట్ సుబ్బారావు



ఆలమూరు : తల్లిదండ్రుల కంటే గురువులపట్ల విద్యార్థులు వినయ విధేయతలు కలిగి వుండాలని ఆలమూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సెల్ ఛైర్మన్ ఎమ్.సుబ్బారావు అన్నారు. కొత్తూరు ప్రభుత్వ హైస్కూల్‌లో జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం సాయంత్రం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మేజిస్ట్రేట్ సుబ్బారావు మాట్లాడుతూ చిన్నతనంలో తాను పాఠశాలలో చదువుపట్ల, ఉపాధ్యాయుల పట్ల, తల్లిదండ్రుల పట్ల ఏరకంగా విద్యనభ్యసించి, నేడు ఉన్నతమైన ఈ న్యాయాధిపతి పదవిలో వున్నానో వివరించారు. అధికంగా వాహనాలు ప్రయాణించే ప్రధాన ఆర్ & బి రోడ్డు ప్రక్కన వున్న ఈ హైస్కూల్‌కు వచ్చే విద్యార్థులు ప్రమాదాలు బారిన పడకుండా పాఠశాలకు అటు ఇటు వేగ నిరోధకాలను వారం రోజులలో ఏర్పాటు చేయిస్తానని ప్రధానోపాధ్యాయులుకు ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఈ సందర్భంగా మానవ హక్కులు పరిరక్షణపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన విద్యార్థులకు ఆయన డిక్షనరీలను అందజేసారు. అలాగే బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల వారు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు కూడా ఆయన చేతులమీదుగా బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమానికి ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రామలక్ష్మణరావు, న్యాయవాదులు కె.రాజారత్నం, ఎమ్. మహేశ్వరరావు, కె.సునీల్, బి.మహేష్, జి. ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు

## ఆదిత్య క్యాంపస్‌లో ఘనంగా ప్రారంభమైన 50వ జాతీయ గ్రంధాలయవారోత్సవాలు



కాకినాడ : గ్రంధాలయాలు విజ్ఞాన భాంఢాగారాలని, దేవాలయాల కంటే పవిత్రమైనవని అటువంటి గ్రంధాలయాలను ప్రతీ విద్యార్థి, పౌరుడు సద్వినియోగం చేసుకొని జ్ఞానాన్ని పొందాలని ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్.సుగుణారెడ్డి పిలపునిచ్చారు. మంగళవారం గండేపల్లి సూరంపాలెం ఆదిత్య విద్యాసంస్థల ప్రాంగణంలో ఆదిత్య ఇంజనీరింగ్ ఫార్మసీ, బిజినెస్ స్కూలునందు 50వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. తొలుత కళాశాలల డైరెక్టర్లు డా. మేడపాటి శ్రీనివాసరెడ్డి, డా.కె.రవిశంకర్, డా.ఎన్.సుగుణారెడ్డిలు జాతీయ గ్రంధాలయాలకు ఆధ్యుడు,ప్రధాత ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్ ఏర్పాటు కారకుడు అయ్యంకి వెంకట రామయ్య చిత్రపటానికి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా. మేడపాటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అయ్యంకి వెంకటరామయ్య తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం కొంకుదురు గ్రామంలో 1888లో జన్మించారని, ప్రయాణ సాధనాలు, టెలిఫోన్, టెలివిజన్ వంటి సమాచార సాధనాలు లేని ఆ రోజుల్లో దేశంలో ఉన్న అన్ని గ్రంధాలయ సంస్థల ప్రతినిధులను ఒక్క చోటకు చేర్చి గ్రంధాలయ గురించి విస్తృత ప్రచారం చేయడం జరిగిందన్నారు. ఆయన గౌరవార్థం జాతీయ గ్రంధాలయాల సమావేశంను నవంబరు 14ను నిర్వహించడం జరిగిందని, ఆ రోజును జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆదిత్య బిజినెస్ స్కూలు కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ కళాశాల డైరెక్టర్ డా.ఎన్.సుగుణారెడ్డి మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞాన బంఢాగారాలని దేవాలయాలకంటే పవిత్రమైన ప్రదేశాలన్నారు. ప్రతీ గ్రామంలోనూ, కళాశాలల్లోనూ ఉండే గ్రంధాయాలలో లభించే పుస్తకాలను విద్యార్థులు చదివి జ్ఞానాన్ని సంపాదించాలన్నారు. గ్రంధాలయాధికారి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల 20వరకు వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, ఈ వారోత్సవాల్లో పుస్తక ప్రదర్శన, విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలను నిర్వహించన్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్ డా.టికె రామకృష్ణారావు, ప్రొ.ఆదిరెడ్డి రమేష్, డా.ఎన్.విశాలాక్షి, డా.దివాకర్, డా.మోహన్, వైస్ ప్రిన్సిపాల్స్, వివిధ శాఖాధిపతులు, గ్రంధాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ఐడెంటిటీ కార్డులు అందజేత

ఆలమూరు : మండల కేంద్రం, ఆలమూరు ఖండ్రిగ పేట ఎంపిపి పాఠశాలలో మంగళవారం ఘనంగా బాలల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు వంటిపల్లి సతీష్ ఆర్థిక సౌజన్యంతో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఐడెంటిటీ కార్డు, టై, బెల్ట్, ప్యాడ్‌లు, పలకలు, పెన్నులు అందజేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి ఎన్.రామచంద్రరావు మాట్లాడుతూ పాఠశాలలక వచ్చే విద్యార్థులు పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కోరారు. దాత సతీష్‌ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టి.డి.పి. అధ్యక్షులు కడియాల శ్రీను, ఎం.పి.టి.సి. వంటపాటి దుర్గాదేవి, టిడిపి నాయకులు ఈదల సత్తిబాబు, రాంబాబు, ప్రధానోపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చిత్రభాను

# నిరాశలో హీరోయిన్

“కృష్ణగాడి వీర ప్రేమ గాథ”తో హిట్టు కొట్టాక ఏడాదిన్నరకు పైగా విరామం తీసుకున్న మెహ్రీన్ కౌర్.. నెల వ్యవధిలో “మహానుభావుడు”, ‘రాజా ది గ్రేట్’ సినిమాలతో పలకరించి హ్యాట్రిక్ హిట్లు పూర్తి చేసింది. సందీప్ కిషన్ సరసన నటించిన “కేరాఫ్ సూర్య” సినిమాతో ఆమె డబుల్ హ్యాట్రిక్‌కు శ్రీకారం చుడుతుందని భావించారు. కానీ పాపం కథ అడ్డం తిరిగింది .. సందీప్ కిషన్, మెహ్రీన్ హీరో హీరోయిన్‌లుగా తెలుగు మరియు తమిళ్‌లో ఏకకాలంలో నిర్మితమైన చిత్రం సూర్య”. సుశీంద్రన్ దర్శకుడు. తెలుగు, తమిళంలో నవంబర్ 10న విడుదలైన ఈ చిత్రానికి సంబంధించి ఓ వార్త సెన్సేషన్ అవుతోంది. ఇప్పటి వరకు సినిమా విడుదల తర్వాత సినిమాలోని ఏ హీరోయిన్ సీన్స్‌ని పూర్తిగా డిలీట్ చేయలేదు. కానీ ఈ సినిమాలో నటించిన హీరోయిన్ సీన్స్ తమిళ వెర్షన్‌లో పూర్తిగా డిలీట్ చేశారని తెలుస్తోంది. కానీ ఈ సినిమాకు ఆశించిన స్పందన కనిపించడం లేదు. తెలుగులో ఈ చిత్రానికి ఓ మోస్తరుగా రివ్యూలు వచ్చాయి. కలెక్షన్లు మాత్రం చాలా నామమాత్రంగా ఉన్నాయి. ఫైనల్‌గా ఈ సినిమా తెలుగులో అయితే మంచి ఫలితాన్నందుకునేలా లేదు. ఐతే ఈ చిత్ర తమిళ వెర్షన్‌కు రెస్పాన్స్ బాగానే ఉంది. ‘కేరాఫ్ సూర్య’ తమిళ వెర్షన్‌కు పాజిటివ్ రివ్యూలే వచ్చినప్పటికీ.. చాలామంది హీరోయిన్‌తో ముడిపడ్డ సన్నివేశాల విషయంలో నెగెటివ్ కామెంట్సే చేశారు.ప్రేక్షకుల నుంచి కూడా అలాంటి ఫీడ్ బ్యాకే వచ్చింది. దీంతో తమిళ వెర్షన్ విషయంలో దర్శకుడు సుశీంద్రన్ సంచలన నిర?యం తీసుకున్నాడు. ఈ చిత్రంలో మెహ్రీన్ పార్ట్ నుంచి 20 నిమిషాల మేర సన్నివేశాలకు కోత పెట్టేశాడట అతను. ఈ సన్నివేశాలు తొలగించాక చిత్ర నిడివి 1 గంట 50 నిమిషాలకు పరిమితమైంది.



## బాహుబలిని మించిన పాత్రలో రానా..



బాహుబలి, ఘాజీ, నేనే రాజు నేనే మంత్రి లాంటి విభిన్నమైన చిత్రాలతో దూసుకెళ్తున్న హీరో రానా దగ్గుబాటి మరో సంచలనానికి తెర లేపాడు. తన తదుపరి చిత్రంలో ట్రావంకోర్ మహారాజు మరట్వాడ వర్మ పాత్రలో కనిపించనున్నారట. ఈ విషయాన్ని రానా తన ట్విట్టర్ అకౌంట్ ద్వారా పంచుకొన్నారు. ట్విట్టర్‌లో తెలిపిన మరుక్షణమే ఈ వార్త మీడియాలో వైరల్‌గా మారింది. సోమవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో తన తదుపరి చిత్రం గురించి రానా ట్వీట్ చేశారు. ‘అనిజమ్ థిరునాల్ మరట్వాడ వర్మ.. ది కింగ్ ఆఫ్ ట్రావంకోర్’ అనే చిత్రంలో నటిస్తున్నాను. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి అని ఓ ట్వీట్‌లో పేర్కొన్నారు. ట్విట్టర్‌లో రానా చేసిన పోస్టులు వైరల్ అయ్యాయి. కేవలం గంటల వ్యవధిలోనే విపరీతంగా రీట్వీట్లు చేయడం, లైకులు కొట్టడం జరిగిపోతున్నది. అనిజమ్ థిరునాల్ మరట్వాడ వర్మ.. ది కింగ్ ఆఫ్ ట్రావంకోర్’ చిత్రానికి కే మధు దర్శకుడు. రాబిన్ తిరుమల కథను అందిస్తున్నాడు. సెవెన్ ఆర్ట్స్ మోహన్ ఈ చిత్రానికి నిర్మాత అని మరో ట్వీట్ చేశారు. ఈ రెండు ట్వీట్లను అభిమానులు లైకులతో ముంచెత్తారు.

# శ్రీకాంత్ అడ్డాలకు బంపర్ ఆఫర్



ఒక సినిమాకు నెగెటివ్ రిజల్ట్ వస్తే అది ఒక దర్శకుడి కెరీర్‌ను ఎలా మార్చేయగలదో గతంలో చాలా రుజువులే ఉన్నాయి. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు అంటూ టైటిల్ తోనే అటు ఇండస్ట్రీని.. ఇటు జనాల్లోను విపరీతమైన క్యూరియాసిటీ కలిగించిన దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల. ఒకే సినిమాలో వెంకటేష్ ను.. మహేష్ బాబును నటింపచేసి.. సక్సెస్ కొట్టి టాలీవుడ్ లో మల్టీ స్టారర్ ట్రెండ్‌కు ఆద్యం పలికాడు. ఆ తర్వాత బ్రహ్మోత్సవం అంటూ మళ్లీ మహేష్ బాబుతోనే సినిమా చేసి.. భారీ డిజాస్టర్ ను ఫేస్ చేశాడు ఈ దర్శకుడు. ‘బ్రహ్మోత్సవం’ సినిమా ఫలితం శ్రీకాంత్ అడ్డాల కెరీర్‌ను కూడా అలాగే దెబ్బ కొట్టింది. ఈ సినిమా విడుదలై ఏడాదిన్నర అవుతున్నా అడ్డాలకు ఇంకో ఛాన్స్ రాలేదు. అతను ఇండస్ట్రీలో ఉన్న విషయమే తెలియట్లేదసలు. ఈ ఏడాదిన్నరలో అతను వార్తల్లోనే లేడు. ఇప్పుడు అందరూ మరిచిపోయిన సమయంలో శ్రీకాంత్.. నాగచైతన్య-సమంతల వెడ్డింగ్ రిసెప్షన్లో కనిపించి అక్కడ అందరి ద ృష్టినీ ఆకర్షించాడు.

శ్రీకాంత్ మామూలుగా ఇలాంటి వేడుకలకు హాజరు కాడు. ఐతే మళ్లీ ఓ సినిమాకు రెడీ అవుతున్న నేపథ్యంలోనే అతను ఈ వేడుకకు వచ్చినట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. అగ్ర నిర్మాత అల్లు అరవింద్ శ్రీకాంత్‌కు ఛాన్స్ ఇవ్వబోతున్నట్లుగా హాట్ డిస్కషన్ నడుస్తోంది టాలీవుడ్లో. ఇదే వాస్తవమైతే ఆశ్చర్యపోవాల్సిందే.మహేష్ కెరీర్ లోనే అతి పెద్ద ఫ్లాప్ ను జమ చేసి విమర్శల పాలైన శ్రీకాంత్ అడ్డాల.. ఇప్పుడు కొత్త సినిమా ప్రారంభించేందుకు సిద్ధమైపోతున్నాడు.

# 80ల నాటి లవ్ స్టోరీతో శివబాలాజీ

సెకండ్ హీరోగా చేసిన చేసిన ఆర్య, స్ట్రైట్ హీరోగా చేసిన ఇది మా అశోగ్గాడి లవ్ స్టోరీ సినిమాల కంటే ఎక్కువ గుర్తింపు మొన్న వచ్చిన బిగ్ బాస్ షో తో వచ్చింది. బిగ్ బాస్ సీజన్ 1తో బుల్లితెర ప్రేక్షుకల్ను మెప్పించిన శివాబాలాజీ నిర్మాత్గా మారి వెండితెర ప్రేక్షుకల్ను మెప్పించేందుకు సిద్ధమవుతున్నాడు. కాట్రామయుడులో పవ్న క్ల్యాణ్ సోద్రుడిగా న్టించిన శివ్బాలాజీ ఓ మ్టీ స్టార్ర్ తో ప్రేక్షుకల ముందుకు రాబోతున్నాడు. రాజీవ్ క్న్కాల్, శివ్బాలాజీలు హీరోలుగా న్టించిన సినిమా స్నేహ్మేరా జీవితం. ఈ సినిమా త్వరలో ప్రేక్షుకల ముందుకు రానుంది. ఈ సినిమా ట్రైల్ ను దుబాయ్ లో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో శుక్ర్వారం విడుద్ల చేశారు. వేవ్ రెజొనెంట్స్ ఈవెంట్స్ 10వ వార్షికోత్స్వం సంద్ర్భంగా జరిగిన కార్ర్యకమంలో ఆ ట్రైల్ ను విడుద్ల చేశారు.



ఓ దశలో అతడికి అవకాశాలే లేకుండా పోయాయి. ఐతే ఆ సమయంలోనే సొంతంగా నిర్మాతగా మారి స్నేహమేరా జీవితం’ అనే సినిమా మొదలుపెట్టాడు శివబాలాజీ. ఈ సినిమా కొన్ని నెలల కిందటే పూర్తయింది కూడా. కానీ ఇటు ప్రేక్షకుల్లో కానీ.. అటు ట్రేడ్ వర్గాల్లో ఎలాంటి స్పందనా కనిపించలేదు అప్పుడు. 1980 బ్యాక్‌డ్రాప్‌లో ఒక యధార్థ ఘటనని ఆధారంగా చేసుకుని ఇద్దరు స్నేహితుల మధ్య జరిగే కథే ఈ సినిమా. ఈ సినిమాలో శివబాలాజీతో పాటు ప్రముఖ నటుడు రాజీవ్ క్న్కాల కీల్కాపత్రో న్టిస్తున్నాడు. శివ్బాలాజీ స్ర్సు యు.ఎస్‌కు చెందిన తెలుగు అమ్మాయి, క్లాసిక్ల్ డ్యాన్సర్ సుష్మ యార్ల్ల హీరోయిన్‌గా ప్రిచ్యం అవుతోంది.

# గుండెను పిండేసింది.. రజనీకాంత్



సూపర్‌స్టార్ రజనీకాంత్ సాధారణంగా ఏ అంశంపైనైనా ఆచీతూచీ స్పందిస్తుంటారు. ఎవరైనా మంచి పనిచేసినా.. లేదా ఏదైనా గొప్పగా చిత్రం రూపొందించినా ఏ మాత్రం తడబాటు లేకుండా నిక్కచ్చిగా తన అభిప్రాయం చెబుతుంటారు. తాజాగా నయనతారపై, ఆమె నటించిన అరమ్ చిత్రంపై రజనీకాంత్ ప్రశంసల జల్లు కురిపించారు. నయనతార నటించిన అరమ్ చిత్రం తమిళనాట విడుదలై విజయ ఢంకా మోగిస్తున్నది. అరమ్ చిత్రాన్ని చూసిన అనంతరం నయనతార నటనకు రజనీకాంత్ కితాబిచ్చారు. దేశ వ్యవస్థలో ఉన్న అవకతవకాలు, విధానాల లోపాలపై సినీ విమర్శనాస్త్రం సంధిస్తూ వచ్చిన చిత్రం ఆరమ్. ఈ చిత్రంలో నయనతార కలెక్టర్ పాత్రను పోషించారు. లోతైన బావిలో పడిన ఓ బాలిక ఉదంతం ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది. ప్రజా సమస్యలపై అధికారులు, రాజకీయ నేతల పనితీరును ప్రశ్నించే చిత్రంగా రూపొందింది. అరమ్ గుండెను పిండేసింది ఆరమ్ రిలీజ్ తర్వాత ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వస్తున్న నేపథ్యంలో సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు ప్రత్యేకంగా సినిమాను చూపించారు. అనంతరం రజనీ మీడియాతో మాట్లాడుతూ.. అరమ్ చిత్రం నా గుండెను పిండేసింది. నయనతార నటన అదుతేంగా ఉంది. భావోద్వేగాలను దట్టించి సినిమాను రూపొందించిన చిత్ర యూనిట్‌కు అభినందనలు అని అన్నారు. కష్టానికి ఫలితం దక్కింది.. అరమ్ చిత్రంపై రజనీకాంత్ ప్రశంసలు కురిపించడంతో చిత్ర యూనిట్ సంతోషంలో మునిగి తేలుతున్నది. తాము పడిన కష్టానికి నిజంగా ఫలితం దక్కింది. రజనీ ప్రశంస మరిన్ని మంచి చిత్రాల రూపకల్పనకు స్ఫూర్తిగా నిలుస్తుంది అని దర్శకుడు గోపి నైనార్ అన్నారు.

దూకుడును ప్రదర్శించే కలెక్టర్ పాత్రలో నయనతార కనిపించారు. ఓ గ్రామంలో జీవన్మరణ సమస్యగా మారిన ఓ సంఘటనను డీల్ చేసే పాత్రలో ఆమె జీవించారు. నయనతారకు ఉన్న ఇమేజ్‌ను సక్సెస్‌ఫుల్‌గా ఉపయోగించుకోవాలన్న మా విజన్ వర్కవట్ అయింది. కొత్త అవతారంలో నయనతారను చూసి థ్రిల్ అవుతున్నారు. కథ చెప్పినప్పుడే కలెక్టర్ పాత్రలో తాను ఎలా ఉండాలి అనే విషయాన్ని తనకు వివరించింది. ఈ సినిమాలో ఆమె ఇన్వాల్వ్‌మెంట్ చాలా అదుతేం అని గోపి నైనార్ చెప్పారు.



# పర్యాటకాభివృద్ధికే బెలూన్ ఫెస్టివల్









అరకులోయ: పర్యాటక కేంద్రమైన ఆంధ్రా ఊటీ అంధాల అరకులోయలో బెలూన్ ఫెస్టివల్ మంగళవారం ఘనంగా ప్రారంభం అయింది. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో అంతర్జాతీయ హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్‌ను ఈపెక్టర్ సంస్థ పర్యాటక శాఖ నేతృత్వంలో అరకులోయలో నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేపట్టింది. దీనిలో భాగంగా అరకు పర్యాటక అందాలను ప్రపంచస్థాయిలో చాటిచెప్పడానికి, అలాగే అరకు రాష్ట్రంలోనే పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉద్దేశించి అరకులోయలో బెలూన్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తోంది. ఈ ఉత్సవాలను 13 దేశాలనుండి బెలూనిస్టులు 16, హాట్‌ఎయిర్ బెలూన్‌లతో అరకులోయ మండలంలోని మడగడ పంచాయితీ కేంద్రంలోని దళపతిగుడ నుండి కొత్తభలుగుడ పరిసర ప్రాంతాలలో బెలూన్‌లో విహార సందడి కొనసాగింది. దీనితో భారతదేశంతో పాటు ఆస్ట్రేలియా, బెల్జియం, ఫ్రాన్స్, బ్రెజిల్, ఇటలీ, మలేషియా, న్యూజిలాండ్, మరియు అమెరికా దేశాలు కూడా ఈ బెలూన్ ఫెస్టివల్‌లో పాల్గొన్నాయి.



ఈ ఫెస్టివల్‌ను ఆంధ్రా పర్యాటక శాఖ నేతృత్వంలో ఈ నెల 14 నుండి 16వ తేదీ వరకు ఘనంగా నిర్వహించడానికి మండగడ పంచాయితీలో ఈ బెలూన్ పండగను ప్రారంభించారు. ప్రాజెక్టు అధికారి రవిపటాన్ శెట్టి, సబ్ కలెక్టర్ డి.కె. బాలాజీ, డిఎస్‌పి మహేంద్ర మూర్తి దగ్గరుండి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. అంతకుముందు 13 దేశాల బెలూన్ ఫెస్టివల్‌తో కలిసి బెలూన్ విహారం చేశారు.

# ఆర్ఐఎన్ఎల్ విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సస్టైనబిలిటీ అవార్డు




గాజువాక: రాష్ట్రీయ ఇస్పాత్ నిగామ్ లిమిటెడ్ (ఆర్.ఎన్.ఎల్ ) విశాఖ స్టీల్ ప్లాంట్ కు జాతీయ స్థాయి సస్టైనబిలిటీ అవార్డు దక్కింది. మంగళవారం ఫెర్రస్ డివిజన్ ఆఫ్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెటల్స్ ఆద్వర్యంలో గోవా క్యాంపస్ బిట్స్‌పిలానీలో నిర్వహించిన 55వ జాతీయ స్థాయి మెటలర్జిస్ట్ డే కార్యక్రమంలో జాతీయ స్థాయి సస్టైనబిలటీలో ద్వితీయ బహుమతి స్టీల్ ప్లాంట్ కు దక్కింది. ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్స్ కేటగిరిలో ఉక్కు సెక్టార్‌లో క్వాలిటీ కంట్రోల్‌లో 2017 ఆర్థిక సం.నికి ఆర్ఐఎన్ఎల్‌కు ఈ బహుమతి దక్కింది. కేంద్ర ఉక్కుగనుల శాఖమంత్రి చౌదరి భీరేందర్ సింగ్ చేతులమీదుగా ఉక్కు సి.యం.డి మధుసూధన్ ఈ బహుమతిని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉక్కు శాఖ కార్యదర్శి అరుణశర్మ, ఉక్కు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి రుచిక చౌదరి గోయిల్ పాల్గొన్నారు.




# ఆన్‌లైన్‌లో ఉన్న టీడీపీ మేనిఫెస్టో ఏమైంది?

## హామీలు నెరవేర్చలేదనే భయం

## వైకాపా అధినేత జగన్



కర్నూలు: 2014లో టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టో ఆన్‌లైన్‌లో ఎందుకు తొలగించిందో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని వైకాపా అధినేత వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. ఇవాళ కర్నూలు-- వైఎస్సార్ జిల్లా సరిహద్దులోని ఎస్ఎస్ దాబా నుంచి ఎనిమిదో రోజు ప్రజాసంకల్పయాత్రను జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ నిధులు వడ్డీకే సరిపోతే దన్నారు. పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టలేదని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలను నెరవేర్చలేదని జనం నిలదీస్తారనే ఆన్‌లైన్‌లో ఉన్న టీడీపీ మేనిఫెస్టోను తొలగించారని జగన్ చెప్పుకొచ్చారు. వైఎస్ బతికిఉంటే గుండ్రేవుల, రాజోలి ప్రాజెక్టులు పూర్తయి రెండు పంటలకు నీరు అందేదని జగన్ స్పష్టం చేశారు.

# భవిష్యత్తులో పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సరఫరా

అమరావతి: ఈ రోజుల్లో భూతద్దం పెట్టి వెతికినా ఎక్కడా కట్టెల పొయ్యి కనిపించదు అందరి ఇళ్లలో గ్యాస్ మాత్రమే కనిపిస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పుకొచ్చారు. ఇదంతా టీడీపీ ప్రభుత్వం, సీఎం చంద్రబాబుకు దక్కిన ఘనత అని మంత్రి చెప్పారు. ఇవాళ అసెంబ్లీలో పలువురి శాసన సభ్యుల ప్రశ్నలపై మాట్లాడిన ఆయన.. గ్యాస్ పొయ్యి, సిలిండర్లు అన్ని ఇళ్లకూ ఇచ్చాం కానీ భవిష్యత్తులో సిలిండర్లు లేకుండా పైపులైను ద్వారానే ప్రతీ ఇంటికి గ్యాస్ ఇస్తామంటే ఇది ఏమైనా అమలు జరుగుతుందా? అని సీఎం నిర్ణయాన్ని అనుమానించాన్నారు.

అయితే కాస్త నిదానంగా ఆలోచించిన తర్వాత సీఎం నిర్ణయం సరైనదేనని క్లారిటీ వచ్చిందన్నారు. ఇలా భవిష్యత్తులో పైపులైను వేస్తామనడం ఈ ప్రభుత్వానికి ఎంత దూరదృష్టి ఉందన్నది తెలుస్తోందన్నారు. ఇదంతా ప్రజలు గమనించి అర్థం చేసుకోవాలని మంత్రి చెప్పారు. భవిష్యత్తులో ఖచ్చితంగా పైపులైన్ల ద్వారా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చి తీరుతామని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని సభ్యులంతా సంబంధిత నియోజకవర్గాల్లోని ప్రజలకు తెలియపర్చాలని విజ్ఞప్తి చేశారు.



# చర్చనీయాంశమైన ఇవాంక ట్రంప్ భద్రత!

హైదరాబాద్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంక ట్రంప్ భారతదేశ పర్యటన నేపథ్యంలో ఆమె భద్రత చర్చనీయాంశంగా మారింది. వైట్ హౌజ్ భద్రతా కార్యాలయం జారీ చేస్తున్న ఆదేశాలు ప్రధాని మోదీ భద్రతా కార్యాలయాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి. ఇవాంక భద్రతను తమకు వదిలేయాలని.. ఆమె సెక్యూరిటీ అంతా తాము చూసుకుంటా మంటూ కేంద్ర హోంశాఖతో పాటు ఎస్పీజీ (స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్)కు స్పష్టమైన సూచనలు జారీ చేసినట్టు తెలుస్తోంది. ఈ నెల 28, 29 తేదీల్లో హైదరాబాద్‌లో ఆమె పర్యటించ నున్నారు.

ఈ నేపథ్యంలో హెచ్ఐసీసీలో జరిగే ప్రపంచ పారిశ్రామిక సదస్సులోకి పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయుధాలతో ప్రవేశించేందుకు వీల్లేదని అమెరికా సెక్యూరిటీ వింగ్ స్పష్టం చేసినట్టు తెలుస్తోంది.




# క్రూడ్ షాక్!

## జియో దెబ్బ .. రిలయన్స్‌కు భారీ నష్టం

ముంబై : అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా పెరిగిపోవడం, ఇటీవల కాలంలో టెలికాం నెట్‌వర్క్ జియో జోరు తగ్గడం మార్కెట్ విలువలో దేశీయ అతిపెద్ద కంపెనీగా ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్‌ను భారీగా దెబ్బకొడుతున్నాయి. నవంబర్ మొదటి నుంచి బిలీనియర్ ముఖేష్ అంబానీ ప్రమోట్ చేసే రిలయన్స్ ఇండస్ట్రీస్ బొంబై స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో రూ.50వేల కోట్లను నష్టపోయింది. నవంబర్ నెల తొలి 13 రోజుల్లోనే కంపెనీ షేరు ధర 8 శాతానికి పైగా క్షీణించింది. ఆరు లక్షల కోట్లు దాటిని రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువ సోమవారం ముగింపు నాటికి రూ.5.53 లక్షల కోట్లకు పడిపోయింది.

క్రూడ్ ధరలు అంతకంతకు పెరిగిపోవడం కంపెనీ విలువపై స్వల్పకాలికంగా ప్రభావం చూపుతుందని తెలుస్తోంది. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరుగుతున్నప్పటికీ దానికి సమానంగా దేశీయంగా పెట్రోల్ ఉత్పత్తుల ధరలు పెరగడం లేదు. సెప్టెంబర్ నుంచి బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 10 డాలర్ల మేర పెరిగి, 63 డాలర్లుగా నమోదైంది. క్రూడ్ ఆయిల్ ధరలకు సమానంగా పెట్రోల్ ఉత్పత్తుల ధరలు పెరగాలంటే కనీసం రెండు వారాల సమయం పడుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. డిమాండ్ పడిపోతుందనే భయాందోళనతో కూడా పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరగవని తెలిపారు.

రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు మరో దెబ్బ దాన్ని టెలికాం వెంచర్ జియో కస్టమర్లను ఆకట్టుకోవడానికి ఈ కంపెనీ ఎక్కువ మొత్తంలో ఆఫర్లతో దంచికొడుతుండటంతో, అంతేమొత్తంలో రుణం కూడా పెరుగుతోంది. మరోవైపు ఇటీవల కాలంలో జియో జోరు తగ్గింది. సబ్‌స్క్రైబర్లను తక్కువ మొత్తంలో ఆకట్టుకుంది. ఇటీవల ట్రాయ్ విడుదల చేసిన డేటాలోఆగస్టులో కేవలం 4.09 మిలియన్ కస్టమర్లను మాత్రమే జియో తన కస్టమర్లుగా యాడ్ చేసుకుంది. ఏడాది క్రితం కంపెనీ లాంచ్ అయినప్పటి నుంచి ఇదే రెండోసారి తక్కువ వ ృద్ధి నమోదుచేసిన నెల. 2017 జనవరి వరకు ప్రతి నెలా జియో 16 మిలియన్‌కు పైగా సబ్‌స్క్రైబర్లను ఆకట్టుకుంది. తర్వాత ఫిబ్రవరిలో 12 మిలియన్లకు, తర్వాత మార్చిలో 5.83 మిలియన్లకు, ఆ తర్వాత ఏప్రిల్‌లో మరింత కిందకి 3.87 మిలియన్లగా తన సబ్‌స్క్రైబర్లను చేర్చుకుంది. కంపెనీ కొత్త ఆఫర్లను లాంచ్ చేయడంతో మే నెలలో మళ్లీ తన సబ్‌స్క్రైబర్లను పెంచుకుంది. సబ్‌స్క్రైబర్లను ఆకట్టుకునే సంఖ్య పడిపోతుందనే సమయానికి జియో మరోసారి ట్రిపుల్ క్యాష్‌బ్యాక్ ఆఫర్లతో కస్టమర్ల ముందుకు వచ్చింది.



# అటవీ ప్రాంతంలో అగ్నిప్రమాదం..

## మంటలను ఆర్పేందుకు ప్రయత్నం

జమ్మూకశ్మీర్: రియాసీ జిల్లాలోని దేవిగఢ్‌కు సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో అగ్నిప్రమాదం సంభవించింది.

అడవిలో మంటలు ఎగిసిపడుతూ పరిసర ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. దీంతో అప్రమత్తమైన స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# నేరాలు చేయడానికే ప్రభుత్వం

- లంచాలు మెక్కి బోట్లకు అనుమతి
- బాబు పాలనలో ప్రజల ప్రాణాలకు విలువ లేదు
-వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి కొయ్యప్రసాదరెడ్డి



విశాఖపట్నం- రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడి నేరాలు నియంత్రించాల్సిన ప్రభుత్వమే ఇప్పుడు ఘోరమైన నేరాలు చేయిస్తోందని వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి కొయ్య ప్రసాదరెడ్డి మండిపడ్డారు. లంచాలు మెక్కి కృష్ణానదిలో బోట్లకు అనుమతులు ఇచ్చి 22 మంది ప్రాణాలు బలి తీసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. జగదాంబ వద్ద పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో పార్టీ నేతలు ఫక్కి దివాకర్, రొంగలి జగన్నాథంతో కలసి విలేకర్లతో మాట్లాడారు. చంద్రబాబు పాలనలో ప్రజల ప్రాణాలకు ఏమాత్రం విలువ లేదని ప్రసాదరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. రాజధానిలో సీఎం అక్రమ నివాసం పక్కనే 22 మంది జలసామాధి కావడానికి సీఎం చంద్రబాబు నాయుడు అవినీతే కారణమని ఆయన ఆరోపించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ అని పదే పదే గొప్పలు చెప్పుకునే చంద్రబాబు పర్యాటక శాఖ అధికారులున్న ఘాట్లోనే జరిగిన ప్రమాదానికి కారణం ఎవరో చెప్పాలని డిమాండ్ చేసారు. బోటు ప్రమాదానికి కారకగులెవరని ప్రజలు నిలదీస్తుంటే చంద్రబాబు మాత్రం నోరు మెదపడం లేదని, చర్యలు తీసుకుంటామని ప్రకటనలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎవరి మీద చర్యలు తీసుకుంటుంది..? సీఎం మీదా, పర్యాటక శాఖ మంత్రి మీదా, అధికారులు మీదా..? ఎవరి మీద చర్యలు తీసుకుంటారు.. ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ప్రసాదరెడ్డి నిలదీసారు. గోదావరి పుష్కరాల్లో 29 మందిని పొట్టన పెట్టుకన్న ఘటనలో ఇప్పటి వరకు ఎవరి మీద చర్యలు తీసుకున్నారో చెప్పాలని డిమాండ్ చేసారు. కిందిస్థాయి అధికారుల నుంచి పై స్థాయి వరకు అంతా లంచాలు మెక్కి బోట్లకు అనుమతి ఇస్తున్నారని ఆరోపించారు. తహసీల్దార్ వనజాక్షి, రిషితేశ్వరి మృతి వంటి ఘటనల్లో ఇప్పటి వరకు ఏ ఒక్కరిపైనా చర్యలు తీసుకోకుండా చంద్రబాబు ప్రజలను మభ్య పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని చైతన్య, నారాయణ కాలేజీల్లో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే కాలేజీ యాజమాన్యాలపై చర్యలు తీసుకునే దమ్ములేని దద్దమ్మ ప్రభుత్వమని ఆయన మండిపడ్డారు. విశాఖలో లక్షల ఎకరాల భూమి కబ్జా చేసిన వారిపైనా, గంజాయి సాగు చేస్తున్న వారిపైనా ఏ చర్యలు తీసుకోపోవడానికి ప్రభుత్వం కారణం కాదా అని ప్రసాదరెడ్డి ప్రశ్నించారు. చట్టాలను నిర్భీతిగా యధేచ్ఛగా ఉల్లంఘిస్తుంటే ఏ చర్యలు తీసుకోపోవడానికి ప్రభుత్వం ఉంటుందా అని ఆయన నిలదీసారు. ఇలాంటి ప్రభుత్వం ఒక్కరోజైనా సరే అధికారంలోకి ఉండటానికి హక్కు ఉందా అని ఆయన ప్రశ్నించారు. బోటు ప్రమాదానికి కారణమైన పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ నైతిక బాధ్యత వహించి మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు.

# ఘనంగా భారత తొలి మాజీ ప్రధాని
# పండిట్ జవర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

-కన్నుల పండుగగా బాలల దిన్సోవం
-ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శనలు



గాజువాక: పారిశ్రామిక ప్రాంతంలో భారత తొలి మాజీ ప్రధాని, శాంతి దూత, స్వర్గీయ పండిట్ జవర్‌లాల్ నెహ్రూ 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెహ్రూ జయంతి సందర్భంగా మంగళవారం పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని కన్నుల పండుగగా జరిగింది. ముందుగా నెహ్రూ చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పిల్లలకు మిఠాయిలను అందజేసారు. అనంతరం బాలలకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేసారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ఉపాద్యాయుల పిల్లలనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**చైతన్య విద్యాలయంలో...** విద్యాలయం ఆవరణలో భారత మాజీ తొలి ప్రధాని, శాంతి దూత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 128వ జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత పాఠశాల ప్రిన్సిపాల్ జి. విజయలక్ష్మి నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాఠశాల పిల్లలకు మిఠాయిలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు పెద్దల పట్ల గౌరవం, క్రమశిక్షణ, అంకితభావం ఉన్నప్పుడే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని అన్నారు. చాచానెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టమని అందుచేత ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సంధర్భంగా విద్యార్థిని, విధ్యార్థులతో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురి ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రదర్శనలో ఉత్తమ విజేతలకు బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ గౌరీ శంకర్, ఉపాద్యాయులు, భానోజీరావు, ఉపాద్యాయినిలు అన్నపూర్ణ, ఆశ, పద్మ, స్వాతి, అనిత, అధిక సంఖ్యలో పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





**సింధియా:** పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురంలోని డి.పి.యస్ కిడ్స్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా భారత తొలి మాజీ ప్రధాన మంత్రి, స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 128వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన స్మార్ట్ వైజాగ్ గ్రీన్ వైజాగ్ కార్యక్రమంలో మొక్కలను పంపిణీ చేసారు. ఏకేసి కాలనీలోని అనాథ పిల్లల ఆశ్రమము (జె.సి.హెూం)నకు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల సహాయ సహకారాలతో 220లీటర్ల ఫ్రిడ్జిను అందజేసారు. పిల్లలనుద్దేశించి పాఠశాల ఉపాద్యాయులు, ఉపాద్యాయినులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింహాద్రినాధుని వరాహ పుష్కరణిలో 19న పోలిపాడ్యమి




సింహాచలం : సింహాద్రినాధుని వరాహ పుష్కరణిలో 19న పోలిపాడ్యమి కార్యక్రమాం నిర్వహించేందుకు దేవస్థానము అధికారులు ఏర్పాట్లను ప్రారంభించారు. కార్తీకమాసం చివరి రోజున పోలిపాడ్యమి దీపోత్సవానికి తెల్లవారు జాము నుండి మహిళలు, యువతులు, వృద్ధులు భక్తిశ్రద్ధలతో పోలిపాడ్యమి దీపోత్సవాలలో పాల్గొని ఘనంగా పోలేరమ్మకు దీపాలు వదుల్తారు. అరటి దవ్వలోని నెయ్యిదీపాలు వెలిగించి వారి యొక్క కోర్కెలు తీర్చడానికి ఈ దీపోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ దీపోత్సవం వల్ల కోరిన కోర్కెలు తీరుతాయని మహిళలు ప్రగాఢ విశ్వాసం. రజక కుటుంబంలో పుట్టిన ఓ మహిళ భక్తిశ్రద్ధలతో దైవప్రార్థన చేస్తుండటంతో ఆమె స్వర్గానికి వెళ్లిన రోజుగా పరిగణించి కార్తీక మాసం చివర రోజైన పాడ్యమి రోజు పోలి పాడ్యమి ఉత్సవంగా ఘనంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భగవంతుని దృష్టిలో కులమత బేధాలు లేవని తెలియజెప్పేందుకు పోలిపాడ్యమి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. కార్తీక మాసం 30 రోజులు పూజలు చేసిన మహిళలంతా పోలి పాడ్యమిరోజున చెరువుల్లో దీపాలను వదలడం ద్వారా సుఖశాంతులు చేకూరుతాయన్నారు. అదేవిదంగా అర్చకులు, వేదపండితులు మొదలగు వారంతా ఈ పోలిపాడ్యమి విశేషాలు యువతులకు వివరించారు. పెళ్లికాని యువతులు, మహిళలు, వృద్ధులు పోలిపాడ్యమి రోజున కార్తీక దీపాలు వదలడానికి వేకువజామున పుష్కరణికి చేరుకొని భక్తిశ్ర ద్ధలతో అరటిదవ్వల్లో దీపాలు వెలిగిస్తారు. చెరువులో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండటానికి కట్టుదిట్టమైన ఏర్పట్లను చేయమని కార్య నిర్వహణాధికారి కోడూరి అచ్చుత రామచంద్రమోహన్ డిఇ మళ్ళీ స్వరరావుకు, ఎఇలు రాంబాబు, తాతాజీ, అప్పారావు, కుటుంబ రావులకు ఆదేశించారు.

### ఖాళీ స్థలాలకు పన్నుల వసూలు
### మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ

యలమంచిలి రూరల్ : ఇకపై ఇంటి పన్నులతో పాటు ఖాళీ స్థలాలకు పన్నులు వసూలు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. ఖాళీ స్థలాలకు పన్నులు చెల్లించకపోతే అటువంటి స్థలాల్లో నిర్మాణం చేపట్ట దలచినప్పుడు వాటికి మున్సిపాలిటీ ప్లాన్‌అప్రోల్ మంజూరు చేయబోమన్నారు. ఒక వేళ మున్సిపాలిటీ ప్లాన్ అప్రోల్ పొందదలచుకుంటే పాత బకాయి మొత్తం చెల్లించినప్పడే ప్లాన్ మంజూరు అవుతుందన్నారు.

## ఘనంగా జాతీయ గ్రంధాలయ వారోత్సవ స్వర్ణోత్సవాలు



అచ్యుతాపురం: అచ్యుతాపురం శాఖా గ్రంధా లయంలో మంగళవారం జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ముందుగా సర్పంచ్ ద్వారపురెడ్డి వెంకట లక్ష్మిబాబ్జీ జండా ఆవిష్కరణచేసి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తాహశీల్దార్ బి.రవికుమార్ మాట్లాడుతూ దేశానికి నెహ్రూ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయాదికారి డి.కోటేశ్వ్రరావు, విద్యార్ధిని విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులుగా
# బాలలు భవిష్యత్తును తీర్చిదిద్దాలి



మాధవధార : నేటి బాలలే రేపటి పౌరులుగా తల్లిదండ్రులు, గురువులు బాద్యతలు తీసుకోని బాలలు భవిష్యత్తును తిర్చిదిద్దాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త సనపల చంద్రమౌళి అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం 41వ వార్డు జ్యోతినగర్‌లో ఉన్న సాయి శిరిష ఫౌండేషన్ అనాధ బాలల ఆశ్రమంలో ఉన్న బాలలకు సనపల చంద్రమౌళి బిస్కేట్స్, చాక్‌లైట్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి నేహ్రు చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. నేహ్రు ప్రదాన మంత్రి ఉండేకాలంలో దేశాన్ని ఎంతో అభివృద్ధి చేసారని అన్నారు. అటువంటి నేహ్రు అడుగు జాడల్లో బాలలు నడవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పప్పల సునీత, కొండబాబు, పి.కృష్ణరావు, 41వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా ఈశ్వరరావు, చెంగల నాగరాజు, కృష్ణ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# కన్న కొడుకునే కడతేర్చిన కసాయి తండ్రి




అనకాపల్లి : అనకాపల్లి విశాఖ జిల్లా అనకాపల్లి మండలం మారేడుపూడి లో దారుణం చోటుచేసుకుంది. భార్య, భర్త ల మద్య గొడవల కారణంగా మద్యం మత్తులో కన్న కొడుకునే ఓ కసాయి తండ్రి పొట్టనపెట్టుకున్నాడు. మంగళవారం ఈగల దినేష్ను కన్న తండ్రి బాబురావు గునపాంతో పొడిచి చంపాడ. దీంతో ఆ పసివాడు అక్కడిక్కడే ప్రాణాలు విడిచాడు.భార్యభర్తల మధ్య గత కొన్ని రోజులుగా మనస్పర్ధలు కారణంగా భార్య పార్వతి పుట్టినిల్లయిన కశింకోట మండలం పరవాడపాలెంలో ఉంటుంది.నిన్న తన తల్లితో కలిసి పరవాడపాలెంలో భార్యతో గొడవపడిన బాబూరావు కుమారుడు ధినేష్ని మారేడుపూడి తీసుకువచ్చాడు.ఈ రోజు ఉదయం మద్యం మత్తులో ఆడుకుంటున్న కొడుకుపై అతి పాశవికంగా గునపాంతో పొడిని చంపాడు.దీంతో అక్కడిక్కడే దినేష్ మ ృతిచెందాడు.కన్న కొడుకు మరణవార్త విన్న తల్లి పార్వతి కన్నీరుమున్నీరు గా విల పిస్తుంది. గ్రామస్థులంతా శోకసంద్రంలో మునిగిపోయారు. నిందితుడు బాబురావుని కఠినంగా శిక్షించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు రూరల్ సి.ఐ రామచంద్రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాఅన్నారు.

## వ్యవసాయ భూముల గుండా
## ఎక్సిజిషన్ చేయు భూములు మినహాయింపు



అనకాపల్లి : అనకాపల్లి నుండి ఆనందపురం రోడ్డు ఇరువైపుల భూములను, అధికారులు, ఎక్సిజైషన్ చేస్తున్నారని, విలేకర్ల సమావేశంలో దాడి వీరభద్రరావు, పేర్కొన్నారు. నేషనల్ హైవే అధికారులు భూమి యొక్క విలువలను రోడ్డు డిజైన్ వివరాలు రైతులకు పూర్తి స్థాయిలో చెప్పాలని డిమాండ్ చేశారు. అనకాపల్లి వ్యవసాయ దారుల సంఘం అధ్యక్షులు వీరభద్రరావుని కలిసి, విన్నవించుకున్నారని, తెలిపారు. రోడ్డుకి ఆనుకుని ఉన్న, భూములు భూములని తీసుకుని కేవలం వ్యవసాయ భూముల గుండా ఎక్సిజైషన్ చేయు భూములను మినహాయింపు ఇవ్వాలని కోరారు. తప్పని పరిస్థితుల్లో, భూముల ధర ఎక్సిజైషన్ చేయు విస్తీర్ణం, రోడ్డు మరియు వంతెన, డిజైన్లను రైతులకు వివరించవలసిన బాధ్యత ఉందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.


# ఎస్ఓఎస్ విలేజ్‌లో ఘనంగా బాలల దినోత్సవం



భీమునిపట్నం : భీమిలీలో గల ఎస్.ఓ.ఎస్. విలేజ్ లో బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు పలు కార్యక్రమాలు నిర్వహించారు పనికి రాని వ్యర్థ వస్తువు లతో ఆకర్షనీయమైన వస్తువులను తయారు చేయడం దానితో పాటు చిన్న పిల్లలకు ఆటలపోటీలు,పేద్ద పిల్లలకు వ్యాసరచన ,వివిధ పోటీలు నిర్వహించారు బాలల దినోత్సవం సందర్భంగా ఎస్.ఓ.ఎస్. దేశ స్థాయి క్రీడలు, సంస్కృతిక పోటీలకు తరంగ 2017 కు విశాఖపట్నం ఎస్.ఓ.ఎస్. బాల గ్రామం నుండి నలుగురు బాలురు ముగ్గరు బాలికలు ఎంపిక చేసి డిల్లీ కి పంపామని భీమునిపట్నం ఎస్.ఓ.ఎస్. విలేజ్ డైరెక్టర్ జి ఏ స్వామి తెలిపారు.ఆయన మాటలాడుతూ ఎస్ ఓ ఎస్ విలేజ్ లో బాలల ప్రతినిధులు తో బాలల కమిటి ఏర్పాటు చేసి వారికీ సంస్థ కార్యక్రమం లో బాగస్వామ్యం కలిపిస్తూ మానసిక పరిస్థితి ని పెంపొందిచేందుకు పలు కార్యక్రమాలు చెపడుతున్నామని అన్నారు.

అలాగే భీమిని పట్నం లో గల భవిత సెంటర్ లో బాలల దినోత్సవం సందర్భంగా భీమిలి టౌన్ అధ్యక్షులు గంటా నూకరాజు, సెక్రెటరీ సన్యాసినాయుడు, వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు స్వీట్స్ పంచి పెట్టారు.ఈ కార్యక్రమం లో భవిత సెంటర్ ఉపాధ్యాయులు ఎ.కేజియాకుమారి, ఎస్.ఎస్.ఎస్.కుమారి. టి.డి .పి. నాయకులు పి .యోగి ,ఎం .సంజీవ్ , ఆదర్శ్ హింది ప్రేమీ మండలి అధ్యక్షులు కె. ఎ న్ . ఆ ర్. కె. కృ ష్ణా రా వు , క న క ల అప్పలనాయుడు , డక్కన్.శ్రీను ,అప్పికొండ నూకరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు రహమాన్ ఘన సన్మానం





ముస్లిం సోదరులను సన్మానించిన డాక్టర్ ఎస్.ఎ.రహమాన్

విశాఖపట్నం : శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల నుండి ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్లి వచ్చిన ముస్లిం సోదరులను వుడా మాజీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఎ.రహమాన్ ఘనంగా సన్మానించారు. ద్వారకానగర్‌లోని హోటల్ బుద్ధిల్ పార్కులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ రహమాన్ మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లడం పూర్వజన్మ సుకృతమని, ప్రతీ ముస్లిం తన జీవితంలో ఏదో ఒకరోజు హజ్ యాత్రకు వెళ్లాలని భావిస్తాడని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హజ్ యాత్రికులకు తగిన సదుపాయం కల్పించడంతో ఈ ఏడాది ఉత్తరాంధ్ర జిల్లాల నుండి వందల సంఖ్యలో హజ్ యాత్రకు వెళ్లి సంతృప్తికరంగాను, భక్తి భావంతోను తిరిగివచ్చారని తెలిపారు. హోటల్ బుద్ధిల్ పార్కులో ఏర్పాటు చేసిన విందు భోజనంలో హజ్ యాత్రికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. వెజ్, నాన్‌వెజ్ బిరియాని, ఇతర పసందైన వంటకాలను వడ్డించారు. ఈ సన్మానోత్సవంలో ఫజురుల్ రహమాన్, అబ్దుల్ చినరహమాన్, అహ్మదుల్లా ఖాన్, రహ్మతుల్లా ఖాన్, జఫ్రుల్లా, అలిజా, నబి, అనిష్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులను డాక్టర్ రహమాన్ ఘనంగా సత్కరించారు. అనంతరం విందు భోజనం ఏర్పాటు చేశారు. ముస్లింలు పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ముస్లిం మహిళలు కూడా పెద్దసంఖ్యలో ఈ సన్మానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. హజ్ యాత్రకు వెళ్లేవారు మక్కాలో 40 నుండి 45 రోజుల పాటు ప్రార్థనల్లో పాల్గొనాల్సి ఉంది.

### కళాశాల ప్రహరీకి నిధులు ఇవ్వండి

మాకవరపాలెం : స్థానిక జూనియర్ కళాశాలకు ప్రహారీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి అయ్యన్నపాత్రుడుకి జూనియర్ కళాశాల సిబ్బంది వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలకు ప్రహరీ లేకపోవడంతో రాత్రి వేళల్లో కొందరు వ్యక్తులు మద్యం సేవించి అక్కడే బాటిల్స్‌ను వదిలి పెడుతున్నారన్నారు.



**శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో 'అష్టదళ పద్మారాధన' (స్వర్ణ పుష్పార్చన) 108 స్వర్ణ పుష్పాలతో ప్రత్యేక పూజ మంగళవారం వరకు నిర్వహించుట జరిగింది. ఈ పూజలో నలుగురు ఉభయ దాతలు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక పూజ ప్రతీ మంగళవారం నిర్వహించ బడును. ఈ పూజకు కావలసిన పూజా సామగ్రిని దేవస్థానం వారే సమకూర్చుదురు. ఇతర వివరముల కొరకు 0891-2711725, 2566514 నెంబరులను సంప్రదించగలరు.**